

ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :340 04 బుధవారం నవంబర్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari



మార్కెట్ యార్డుల్లో అక్రమాలకు ఏఐతో చెక్

మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

మార్కెట్ యార్డుల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు పంటల కొనుగోళ్లు, విక్రయాల్లో పారదర్శకత పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. దేశంలోనే తొలిసారిగా కృత్రిమ మేధ ఆధారిత డిజిటల్ వ్యవస్థను రాష్ట్రంలోని మార్కెట్ యార్డుల్లో అందుబాటులోకి తీసుకురావాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి లావాదేవీ పారదర్శకంగా జరిగేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇందుకోసం ఐటీ శాఖ సమన్వయంతో వారం రోజుల్లోగా టెండర్ల ప్రక్రియ ప్రారంభించాలని స్పష్టం చేశారు.సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి తుమ్మల నాగేశ్వరరావు మార్కెట్ యార్డుల ఆధునికీకరణపై సమీక్ష నిర్వహించారు.

మిగతా 2 లో





తుమ్మిడిహెట్టిపై రేవంత్ సర్కార్ కీలక అడుగు..

మహారాష్ట్ర ముంపు బాధితులకు పరిహారం!

తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్రతో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ సర్కార్ చొరవ చూపుతోంది. మహారాష్ట్రలో ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇందుకోసం అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో ఉంచుతామని స్పష్టం చేశారు. ముంపు భూములపై మహారాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహించేందుకు కూడా అభ్యంతరం లేదన్నారు. గతంలో కుదిరిన ఒప్పందాలు, ప్రాజెక్టుకు సంబంధించిన పత్రాలను మహారాష్ట్ర అధికారులకు అందించాలని నీటిపారుదల శాఖను ఆదేశించారు.

వివరాలు 2లో





రాహుల్ జుగుప్సాకరమైన వ్యక్తి..

విదేశీ సాయం వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. విదేశీ సాయంతోనే ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలో కొనసాగుతున్నారని రాహుల్ ఎక్స్‌లో ఆరోపించిన విషయం తెలిసిందే. బీజేపీ ఆర్థిక వ్యవస్థను విదేశీయులే నియంత్రిస్తున్నారని ఆయన ట్వీట్ చేశారు. దీంతో ఆయన వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేశవన్ తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. రాహుల్ గాంధీ ఒక అసహ్యకరమైన, జుగుప్సాకరమైన వ్యక్తి అని ఆయన విమర్శించారు. రాహుల్ నిరాధార, పేలవ ఆరోపణలు చేసి చివరకు నవ్వులపాలవుతారని, అది ఆయనకు అలవాటేనని కేశవన్ ట్వీట్ చేశారు. వాస్తవానికి 2023 మార్చిలో యూకేలో భారత ప్రజాస్వామ్యం గురించి రాహుల్ దిగజారి మాట్లాడారని విమర్శించారు. దేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం కోరింది రాహులేనని మండిపడ్డారు.

భారత్‌తో వాణిజ్య ఒప్పందం..

ట్రంప్ ప్రభుత్వ జాబితాలో చేర్చడంపై చర్చ

-భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరిందన్న ట్రంప్ ప్రభుత్వం
-ఎన్నికల ముందు విడుదల చేసిన విజయాల జాబితాలో ప్రస్తావన
-ఈ ఒప్పందంపై ఇంకా పూర్తి కాని సంతకాలు
-ఫిబ్రవరిలో కేవలం ఫ్రేమ్‌వర్క్‌పై మాత్రమే కుదిరిన అంగీకారం
-న్యాయపరమైన పరిశీలన దశలో ఉందని తెలిపిన భారత ప్రభుత్వం



అమెరికాలో మధ్యంతర ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం తమ విజయాల జాబితాను విడుదల చేసింది. ఇందులో భారత్‌తో వాణిజ్య ఒప్పందాన్ని "సాధించినట్లు" పేర్కొన్నారు. అయితే, వాస్తవానికి ఈ ఒప్పందంపై ఇరు దేశాల మధ్య ఇంకా తుది సంతకాలు పూర్తి కాకపోవడం గమనార్హం.నవంబర్ 2వ తేదీన వైట్‌హౌస్ "ప్రెసిడెంట్ ట్రంప్ రెండో విడత: ఇచ్చిన మాటలు, నిలబెట్టుకున్న హామీలు, సాధించిన ఫలితాలు" పేరిట ఒక నివేదికను విడుదల చేసింది. సుంకాలను అస్త్రంగా ఉపయోగించి బ్రిటన్, యూరప్, చైనా, జపాన్‌లతో పాటు భారత్‌తోనూ కీలక వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్నట్లు ట్రంప్ ప్రభుత్వం ఇందులో వివరించింది.అయితే, 2026 ఫిబ్రవరిలో భారత్–అమెరికా మధ్య కేవలం మధ్యంతర ఒప్పందానికి సంబంధించిన "ఫ్రేమ్‌వర్క్"పై మాత్రమే ప్రాథమిక అవగాహన కుదిరింది. దీని ప్రకారం, అమెరికాకు చెందిన పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ సుంకాలను తగ్గించాల్సి ఉంటుంది. ప్రతిగా, భారతీయ వస్తువులపై అమెరికా 18 శాతం సుంకం విధిస్తుంది. తుది ఒప్పందం కుదిరిన తర్వాత ఫార్మా, వజ్రాల వంటి కొన్ని భారతీయ ఉత్పత్తులకు ఈ సుంకం నుండి మినహాయింపు లభించే అవకాశం ఉంది.

నిరసన స్థలాన్ని శాశ్వతంగా ఆక్రమించలేరు..

వ్యాపార నష్టాలపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు



-ఢిల్లీలో నిరసనలపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ
-నిరసన స్థలాన్ని నిరవధికంగా ఆక్రమించరాదని కీలక వ్యాఖ్య
-రూ.12,000 కోట్ల వరకు నష్టపోయామని తెలిపిన వ్యాపార సంఘాలు
-కేసులో నిరసన నిర్వాహకులను చేర్చాలని ధర్మాసనం ఆదేశం

02



కేసీఆర్‌పై పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం

ఖమ్మం, నవంబర్ 3

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణను ఏలి పేదోళ్ల కష్టాలను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. వారి స్వార్థానికి, స్వలాభానికి రాష్ట్ర సొత్తును ఆ దొరలు కొల్లగొట్టి, ప్రజలను పేదవాళ్లుగా చేశారని ఆగ్రహించారు.

02

మురసు తుపాను: ఏపీకి అండగా ఉంటామన్న అమిత్ షా..

కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు



-తీరం దాటిన మురసు తుపాను
-ఏపీలో పలు చోట్ల వర్షాలు
ఏపీకి అన్నివిధాలా అండగా ఉంటామని అమిత్ షా హామీ
-చంద్రబాబుతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్న హోంమంత్రి
క్షేత్రస్థాయిలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాల సహాయక చర్యలు

పాత ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం

బిగ్ రిలీఫ్



ఇంటర్నెట్ డెస్క్: ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు గల్లంతైన పాత ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం తీపి కబురు చెప్పింది. తిరిగి ఓటు నమోదుకు నిరభ్యంతరంగా 'ఫారం-6' సమర్పించవచ్చని స్పష్టం చేసింది. పాత ఓటర్లు మళ్లీ 'ఫారం-6' సమర్పిస్తే నేరం కాదని పేర్కొంది. ఫారం-6 లోని 'మొదటిసారి ఓటు' అనే డిక్లరేషన్‌పై పాత ఓటర్లు భయపడాల్సిన పనిలేదని క్లారిటీ ఇచ్చింది. గతంలో ఓటు ఉండి మళ్లీ ఫారం-6 వేస్తే తప్పుడు డిక్లరేషన్ కిందకు రాదని వివరించింది. ఫారం-6 సమర్పించే పాత ఓటర్లపై ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 31 కింద ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఈఆర్వోలకు ఆదేశాలు జారీ చేసింది

మిగతా 2 లో

ముందే వచ్చిన కాలుష్య సంక్షోభం..

ఢిల్లీకి పాక్ పొగ సెగ



-దీపావళికి ముందే ఢిల్లీలో తీవ్రమైన వాయు కాలుష్యం
-300 దాటిన గాలి నాణ్యత సూచీ.. 'వెరీ పూర్' కేటగిరీకి చేరిక
-భారత్‌తో పాటు పాకిస్థాన్‌లోని వ్యవసాయ వ్యర్థాల దహనాలే ప్రధాన కారణం
-నాసా శాటిలైట్ డేటాతో బహిర్గతమైన వాస్తవాలు
-కాలుష్య నియంత్రణకు గ్రాప్-2 చర్యలు అమలు

02

అణు దాడి జరిగితే 24 గంటలు బయటకు రావొద్దు..

ప్రజలకు ఇరాన్ సంచలన సూచనలు!



ప్రజావీక్షణం
దినపత్రిక

పాత ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం బిగ్ రిలీఫ్

మొదటిపేజీ తరువాయి

అయితే సదరు ఓటరుకు మరో నియోజకవర్గంలో ఓటు ఉండకూడదని మాత్రం షరతు విధించింది. ఇటీవల ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కేంద్రం ఎన్నికల సంఘం ఈ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక భాషల్లో ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని కూడా అన్ని రాష్ట్రాల సీఈవోలకు ఆదేశాలు.
ఫారం-6తో ఫాల్స్ డిక్లరేషన్ భయాలపై దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు కూడా ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు గల్లంతైన వారు ఫారం-6 ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఈసీ స్వయంగా సూచించినప్పుడు ఆందోళన అవసరం లేదని పేర్కొంది. ఫారం-6కి బదులు ఫారం-8 ద్వారా దరఖాస్తుకు అవకాశం ఇవ్వాలన్న పిటిషన్ల అభ్యర్థనపై కోర్టు ఈ మేరకు స్పందించింది. ఈ నేపథ్యంలో తాజాగా ఎన్నికల సంఘం పూర్తి స్పష్టతను ఇచ్చింది.

ముందే వచ్చిన కాలుష్య సంక్షోభం.. ఢిల్లీకి పాక్ పొగ సెగ

మొదటిపేజీ తరువాయి

పండుగల సీజన్ సమీపిస్తుండగా, దేశ రాజధాని ఢిల్లీని మరోసారి వాయు కాలుష్యం కమ్మేసింది. గాలి నాణ్యత సూచీ (ూూ×) 300 మార్కును దాటడంతో 'వెరీ పూర్' కేటగిరీకి పడిపోయింది. దీపావళికి కొద్ది రోజుల ముందే ఈ పరిస్థితి నెలకొనడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. భారత్‌లోని పంజాబ్, హర్యానాలతో పాటు పొరుగున ఉన్న పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో పెద్ద ఎత్తున జరుగుతున్న వ్యవసాయ వ్యర్థాల దహనమే దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోందిా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసాకు చెందిన శాటిలైట్ డేటా ఈ వాస్తవాన్ని స్పష్టం చేస్తోంది. అక్టోబర్ 1 నుంచి 29 మధ్య పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో ఏకంగా 13,241 వ్యవసాయ వ్యర్థాల దహనాలను గుర్తించగా, అదే సమయంలో భారత పంజాబ్‌లో 3,158 దహనాలు నమోదయ్యాయి. వాయవ్య దిశ నుంచి వీస్తున్న గాలులు ఈ పొగను ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతానికి మోసుకొస్తున్నాయి. దీనికి తోడు, వాతావరణంలో ఉష్ణోగ్రతలు పడిపోవడం, గాలి వేగం మందగించడం వంటి కారణాలతో కాలుష్య కారకాలు గాలిలోనే చిక్కుకుపోతున్నాయి. స్థానిక కాలుష్యానికి ఈ పొగ తోడవడంతో పరిస్థితి మరింత దిగజారింది.పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు 'గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్' (జీఆర్ఏపీ) స్టేజ్-2ను అమలులోకి తెచ్చారు. దీని కింద, రోడ్లపై నీళ్లు చల్లడం, యాంటీ-స్మాగ్ గన్‌ల వినియోగం, నిర్మాణ కార్యకలాపాలపై కఠిన నిఘా వంటి చర్యలు ముమ్మరం చేశారు. రాబోయే రోజుల్లో కూడా గాలి నాణ్యత ఇదే స్థాయిలో కొనసాగవచ్చని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా కాల్చడం వల్ల కాలుష్యం మరింత ప్రమాదకర స్థాయికి చేరే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కేసీఆర్‌పై పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం

ఖమ్మం, నవంబర్ 3

మొదటిపేజీ తరువాయి

ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ తెల్దారుపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.పొర్లు దండాలు పెట్టుకుంటూ ప్రతిపక్షాల నేతలు తమ ప్రభుత్వం గురించి విమర్శలు చేస్తున్నారని మంత్రి పొంగులేటి దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో రైతులు వరి సాగు వేస్తే ఉరే అన్నారని.. తమ ప్రభుత్వం అన్నదాతలు పండించిన పంటకు బోనస్ ఇచ్చి ఆదుకుందని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పేదింటికి సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తోందని వెల్లడించారు. తమ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. ఇప్పటికే 74 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. మళ్లీ మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తామని భరోసా కల్పించారు.అన్ని గ్రామాల్లో భూసర్వే చేయాలి..రాష్ట్రంలో 8 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలకు ఇచ్చామని మంత్రి పొంగులేటి తెలిపారు. 120 సంవత్సరాల క్రితం భూముల సర్వేలు జరిగాయని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి అంగుళం సర్వే చేసి భూములు ఉన్న వారికి పూర్తి భరోసా కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. పాలేరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో భూసర్వే చేయాలని కలెక్టర్‌ను ఆదేశించామని అన్నారు. మ్యాపులతో కూడిన సర్వేతో ఆధార్ ఎలా ఉందో.. భూదార్ కూడా అలానే ఉండేలా ప్రతి భూస్వామికి ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

57మార్కెట్ యార్డుల్లో అక్రమాలకు ఏఐతో చెక్

మొదటిపేజీ తరువాయి

మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

ఈ సందర్భంగా ప్రతిపాదిత ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థ పనితీరుపై అధికారులకు పలు సూచనలు చేశారు. మార్కెట్ యార్డుకు రైతు వచ్చినప్పటి నుంచి పంట విక్రయ ప్రక్రియ పూర్తయ్యే వరకు జరిగే ప్రతి దశను ఒకే డిజిటల్ వేదికపై నమోదు చేయాలని ఆదేశించారు. యార్డుకు వచ్చిన రైతుల వివరాలు, వారు తీసుకొచ్చిన పంట పరిమాణం, నాణ్యత, వ్యాపారులు, కమిషన్ ఏజెంట్ల కార్యకలాపాలు, వేలం ప్రక్రియకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా వ్యవస్థను రూపొందించాలన్నారు.డిజిటల్ విధానం ద్వారా మార్కెట్ యార్డుల్లో జరిగే లావాదేవీలను పర్యవేక్షించడంతో పాటు అక్రమాలు, అవకతవకలకు అవకాశాలు తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది. పంటల తూకం, ధర నిర్ణయం, వేలం, విక్రయాలకు సంబంధించిన వివరాలు ఒకే వేదికపై నమోదైతే రైతులకు మరింత స్పష్టత లభించే అవకాశం ఉంటుంది. ఏ దశలోనూ సమాచారం దాచిపెట్టకుండా, సంబంధిత వివరాలను అధికారులు పర్యవేక్షించేలా సాంకేతిక వ్యవస్థను తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థ అమల్లోకి వస్తే రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ల నిర్వహణలో సాంకేతిక మార్పులకు మార్గం సుగమం కానుంది.మరోవైపు హైదరాబాద్ శివార్లలో నిర్మిస్తున్న కోహెడ సమీకృత పండ్ల మార్కెట్ పనుల పురోగతిపైనా సమావేశంలో చర్చించారు. నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై తుమ్మల అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగవంతం చేసి, వచ్చే ఏడాది మార్చి నాటికి మొదటి దశను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

అణు దాడి జరిగితే 24 గంటలు బయటకు రావొద్దు.. ప్రజలకు ఇరాన్ సంచలన సూచనలు!

మొదటిపేజీ తరువాయి

-అణు దాడి నుంచి రక్షణకు ఇరాన్ 8 నిమిషాల వీడియో విడుదల

-కనీసం 24 గంటలు ఆశ్రయంలోనే ఉండాలని సూచన

-ఏసీలు, బయట గాలిని తెచ్చే వెంటిలేషన్ వ్యవస్థలు ఆపేయాలంటూ వీడియో

-కిటికీలకు దూరంగా బేస్‌మెంట్లలో ఆశ్రయం పొందాలని సూచన

-పికాక్స్ మౌంటెయిన్‌పై అమెరికా దాడి ఊహాగానాల వేళ మార్గదర్శకాల విడుదల

అమెరికా దాడి చేస్తుందనే ఆందోళనల నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం ప్రజలకు అరుదైన అణు దాడి రక్షణ మార్గదర్శకాలను విడుదల చేసింది. ఎనిమిది నిమిషాల నిడివి ఉన్న వీడియోలో అణు విస్ఫోటనం జరిగితే ఎలా ప్రాణాలు కాపాడుకోవాలో వివరించింది. భవనాల బేస్‌మెంట్లు, కిటికీలు లేని లోపలి గదుల్లో ఆశ్రయం పొందాలని, తలుపులు, కిటికీలు మూసివేయాలని సూచించింది. బయట గాలిని లోపలికి తీసుకొచ్చే ఏసీలు, వెంటిలేషన్ వ్యవస్థలను నిలిపివేయాలని తెలిపింది. దాడి తర్వాత కనీసం 24 గంటల పాటు ఆశ్రయంలోనే ఉండాలని, ప్యాక్ చేసిన ఆహారం, సీసాల్లోని నీటిని మాత్రమే వినియోగించాలని హెచ్చరించింది. ఈ మార్గదర్శకాలను ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ అక్టోబర్ 29న ప్రచురించింది.ఒకవేళ అణు విస్ఫోటనం సమయంలో ఎవరైనా బయట ఉంటే.. పేలుడు వెలుగును నేరుగా చూడొద్దని, నేలపై పడుకుని తల, ముఖాన్ని కాపాడుకోవాలని సూచించింది. పేలుడు ప్రభావం తగ్గిన తర్వాత సమీపంలోని బలమైన భవనంలోకి వెళ్లాలని తెలిపింది. వాహనాల్లో ఆశ్రయం పొందడం సురక్షితం కాదని స్పష్టం చేసింది. రేడియోధార్మిక ధూళి శరీరంపై పడితే బయట దుస్తులను జాగ్రత్తగా తొలగించి, మూసిన సంచిలో ఉంచాలని, చర్మం, జుట్టును సబ్బు, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలని సూచించింది. రేడియేషన్ ప్రభావం తగ్గించేందుకు వాడే అయోడిన్ మాత్రలను వైద్యుల సలహా లేకుండా తీసుకోవద్దని హెచ్చరించింది. అధికారిక సమాచారం కోసం బ్యాటరీతో పనిచేసే రేడియోలను సిద్ధంగా ఉంచుకోవాలని కూడా పేర్కొంది.ఇరాన్‌లోని ఇస్ఫహాన్ ప్రావిన్స్ అత్యవసర సేవల విభాగం రూపొందించిన ఈ వీడియో వెలువడటం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. నతాంజ్ అణు కేంద్రానికి సమీపంలోని పికాక్స్ మౌంటెయిన్‌పై అమెరికా దాడి చేసే అవకాశం ఉందన్న ఊహాగానాల మధ్య ఈ సూచనలు వచ్చాయి. అక్టోబర్ 16న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకునే అవకాశాన్ని ప్రస్తావించినప్పటికీ, అణ్వాయుధాలు ఉపయోగించబోమని స్పష్టం చేశారు.ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ దాడి కోసం అమెరికాపై ఒత్తిడి తెస్తున్నారంటూ జర్నలిస్ట్ టక్కర్ కార్ల్‌సన్ చేసిన ఆరోపణలు కూడా ఈ చర్చకు మరింత ప్రాధాన్యం తెచ్చాయి. అయితే ఈ మార్గదర్శకాలు ఇరాన్ నిర్వహిస్తున్న పౌర రక్షణ వారోత్సవాల్లో భాగంగా విడుదలయ్యాయని సమాచారం.

తుమ్మిడిహెట్టిపై రేవంత్ సర్కార్ కీలక అడుగు.. మహారాష్ట్ర ముంపు బాధితులకు పరిహారం!

మొదటిపేజీ తరువాయి

రెండు రాష్ట్రాల మధ్య నిరంతర చర్చలు, సమన్వయంతో ప్రాజెక్టుకు సంబంధించిన అడ్డంకులను పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తోంది.
ష్టబఎఎఅఅఱష్ట్రఅ ద్ధీుతీతీుస్త్రవతుమ్మిడిహెట్టిపై రేవంత్ సర్కార్ కీలక అడుగు
తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఎదురవుతున్న అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్రతో ఉన్న అంశాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ప్రాజెక్టు కారణంగా మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో ఉంచేందుకు కూడా తమకు అభ్యంతరం లేదని వెల్లడించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ముంపు భూములపై సర్వే చేపట్టినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేయడం ఈ సమీక్షలో కీలక పరిణామంగా మారింది.తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సీఎం రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మహారాష్ట్రతో ఇటీవల జరిగిన చర్చలు, ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. రెండు రాష్ట్రాల మధ్య గతంలో కుదిరిన ఒప్పందాలు, ఇతర కీలక అంశాలకు సంబంధించిన పత్రాలను సమగ్రంగా సిద్ధం చేసి మహారాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని సీఎం సూచించారు.

మురసు తుపాను:

ఏపీకి అండగా ఉంటామన్న అమిత్ షా.. కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

కేంద్ర, రాష్ట్ర బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వెల్లడి
మురసు తుపాను నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న తక్షణ సహాయానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర బృందాలతో రాష్ట్ర యంత్రాంగం పూర్తి సమన్వయంతో పనిచేస్తోందని, ప్రజల భద్రతే లక్ష్యంగా సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని ఆయన వెల్లడించారు.అంతకుముందు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫోన్ చేసి మురసు తుపాను ప్రభావం, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఆరా తీశారు. ఈ కష్టకాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.ఇప్పటికే జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ దళాలు (చీణ=ఖీ, ూణ=ఖీ) తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టి ప్రజలకు అండగా నిలుస్తున్నాయని అమిత్ షా తెలిపారు. ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని, ఏపీ ప్రజలకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని ఆయన అన్నారు.అమిత్ షా భరోసాపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర బృందాలతో కలిసి రాష్ట్ర యంత్రాంగం సహాయక చర్యలు, రహదారుల పునరుద్ధరణ పనులు వేగంగా చేపడుతోందని వివరించారు. అందరి సమష్టి కృషితో వీలైనంత త్వరగా రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పుతామని, ప్రజల భద్రతకు సంపూర్ణ భరోసా ఇస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ విధంగా, తుపాను సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ధైర్యం కల్పిస్తున్నాయి.
క్రమంగా బలహీనపడనున్న 'మురసు'!ఈ ఉదయం ఒంగోలు సమీపంలో తీరం దాటిన మురసు తీవ్ర తుపాను ప్రస్తుతం దక్షిణ కోస్తాంధ్ర తీరంపై కేంద్రీకృతమై ఉందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఈ తుపాను ఉత్తర-వాయవ్య దిశగా కదులుతూ క్రమంగా బలహీనపడుతుందని వివరించింది. అయితే, దీని ప్రభావంతో నవంబర్ 3న కోస్తాంధ్ర, యానాం, తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.వాతావరణ శాఖ అంచనా ప్రకారం, నేటి మధ్యాహ్నానికి ఇది తుపానుగా, అర్ధరాత్రికి తీవ్ర వాయుగుండంగా బలహీనపడనుంది. నేడు కోస్తాంధ్ర, తెలంగాణతో పాటు రాయలసీమ, దక్షిణ ఒడిశాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది. దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లో కూడా నవంబర్ 3, 4 తేదీలలో భారీ వర్షాలు పడతాయని ఐఎండీ పేర్కొంది.నవంబర్ 4న కోస్తాంధ్ర, యానాంలలో అతి భారీ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. తుపాను ప్రభావం ఉన్న ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారిక ప్రకటనలను అనుసరించాలని అధికారులు సూచించారు. సురక్షిత ప్రాంతాలలో ఉండాలని, అనవసర ప్రయాణాలు చేయవద్దని హెచ్చరించారు.

రాహుల్ జుగుప్సాకరమైన వ్యక్తి..

విదేశీ సాయం వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు

మొదటిపేజీ తరువాయి

నాడు రాహుల్ మాట్లాడిన వీడియోను ఆయన షేర్ చేశారు. కాంగ్రెస్ నాయకత్వానికి ఫోరం ఆఫ్ డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ద ఏషియా పసిఫిక్‌తో సంబంధాలు ఉన్నాయని, అంతేకాకుండా జార్జ్ సోరోస్ ఫౌండేషన్ నుంచి కాంగ్రెస్‌కు నిధులు కూడా అందాయని ఆయన ఆరోపించారు. అలాగే రాహుల్ విదేశీ పర్యటనలపైనా ఆయన విమర్శలు చేశారు. 'రాహుల్ ఎందుకు రహస్యంగా విదేశీ పర్యటనలకు వెళ్తారు? విదేశాల్లో వ్యక్తులను ఆయన ఎందుకు రహస్యంగా కలుస్తారు? అసలు ఆయన అజెండా ఏమిటి?' అని కేశవన్ ప్రశ్నించారు.

నిరసన స్థలాన్ని శాశ్వతంగా ఆక్రమించలేరు..

వ్యాపార నష్టాలపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు


మొదటిపేజీ తరువాయి

దేశ రాజధాని ఢిల్లీలో నిరసనల కారణంగా వ్యాపారులకు జరుగుతున్న నష్టాలపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు నేడు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంతో పాటు ఇతర ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చి, జస్టిస్ జేవీ మోహనలతో కూడిన ధర్మాసనం ఈ విచారణ జరిపింది.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నియామకానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలపై ఢిల్లీ పోలీసులు తీసుకున్న చర్యలను సవాలు చేస్తూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. అదే సమయంలో పండుగ సీజన్‌లో నిరసనలపై ఆంక్షలు విధించాలని కోరుతూ కిరాణా కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా కోర్టు పరిగణనలోకి తీసుకుంది. వ్యాపారుల తరఫున సీనియర్ అడ్వకేట్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. కన్నాట్ ప్లేస్ వంటి వాణిజ్య ప్రాంతాల్లో నిరసనల కారణంగా దుకాణాలు మూసివేయడంతో రూ. 10,000 నుంచి రూ. 12,000 కోట్ల వరకు నష్టం వాటిల్లవచ్చని 'ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ' అంచనా వేసిందని కోర్టు దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసన తెలిపే హక్కుకు, ప్రజా రాకపోకలు, వాణిజ్య కార్యకలాపాలకు మధ్య సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. నిరసన స్థలాన్ని ఎవరూ నిరవధికంగా ఆక్రమించుకోలేరని పేర్కొంది. పూర్తిస్థాయి విచారణ కోసం, నిరసన కార్యక్రమాల నిర్వాహకులను కూడా ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

విజేతలకు ఘన సత్కారం చేసిన ఆర్యవైశ్య సంఘం నాయకుడు పారేపల్లి సాయిబాబు దంపతులు

నందిగామ. నవంబర్ 3 (ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పురపాలక సంఘ ఎన్నికలలో ఘన విజయం సాధించిన నూతన కౌన్సిలర్లను నందిగామ ఆర్యవైశ్య సంఘం ప్రముఖ నాయకుడు శ్రీ పారేపల్లి సాయిబాబు, వారి ధర్మపత్ని దంపతులు తమ స్వగృహంలో ఘనంగా సత్కరించారు. నందిగామ మున్సిపల్ ఎన్నికల్లో 17వ వార్డు కౌన్సిలర్‌గా సమీప ప్రత్యర్థిపై 433 ఓట్ల అత్యధిక ఆధిక్యంతో (మెజారిటీతో) అఖండ విజయం సాధించిన శ్రీ ఏచూరి రామకృష్ణ (రాము) గారిని మరియు 18వ వార్డు కౌన్సిలర్‌గా 163 ఓట్ల భారీ ఆధిక్యం సాధించిన శ్రీమతి కేతేపల్లి ప్రతిమ గారిని వారు ఆత్మీయంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పారేపల్లి సాయిబాబు దంపతులు మాట్లాడుతూ... ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విజయం సాధించిన విజేతలు తమ వార్డులను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు, స్థానిక నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
04 బుధవారం నవంబర్ 2026
3
www.prajaveekshanam.in

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మరో ముందడుగు..

అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జియంఆర్

దేవరకద్ర నవంబర్ 3 ప్రజా వీక్షణం

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మరో ముందడుగు వేయడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించేందుకు, విద్యా ప్రమాణాలను పెంపొందించే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అల్పాహార పథకాన్ని కౌకుంట్ల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 29 లక్షల మంది విద్యార్థులకు పౌష్టికాహారం అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అల్పాహారం పథకాన్ని ప్రారంభించారనిఆయన తెలి పారు.విద్యార్థులకు ఉదయమే పౌష్టికాహారం అందిం చడం ద్వారా వారు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు చదువుపై మరింత ఏకాగ్రత సాధించేలా ఈ పథకం దోహదపడుతుందనిఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు కొంతమంది ఉదయం అల్పాహారం తీసుకోకుండా పాఠశాలకు రావడం వల్ల ఆకలి, నీరసం కారణంగా చదువుపై ప్రభావం పడే అవకాశం ఉందని, దీనిని అధిగమిం చేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఆకలిని నివారించడం, పోషకాహార లోపాన్ని తగ్గించడం, ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడటం, పాఠశాల హాజరును పెంచడం, డ్రాప్అవుట్లను



తగ్గించడం, విద్యార్థుల ఏకాగ్రత మరియు విద్యా ప్రతిభను మెరుగుపరచడం ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యాలనిఆయన పేర్కొన్నారు.ప్రీ-ప్రైమరీ (పీపీ) నుంచి ఇంటర్మీడియట్ (12వ తరగతి) వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ అల్పాహార పథకం వర్తిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

వారంలో అందించే అల్పాహారం వివరాలు..- సోమవారం: దోసె--చట్నీ / చపాతీ--కూర, పాలు- మంగళవారం: మిల్లెట్ ఇడ్లీ (2)--సాంబార్, రాగిజావ- బుధవారం: పూరీ (2)--ఆలూ కుర్మా, పాలు- గురువారం: మిల్లెట్ ఇడ్లీ (2)--సాంబార్, రాగిజావ- శుక్రవారం: మిల్లెట్ ఉప్మా / పొంగల్--చట్నీ, పాలు- శనివారం: బొండా (2)--చట్నీ, రాగిజావసోమ, బుధ, శుక్రవారాల్లో పాలు, మంగళ, గురు, శనివారాల్లో రాగిజావ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తుంది అని ఆయన తెలిపారు.విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం సంవత్సరానికి 540 కోట్ల రూపాయలు, పాల సరఫరా కోసం మరో 180 కోట్లు మొత్తంగా ఈ పథకం కోసం ప్రభుత్వం ఏటా 720 కోట్ల రూపాయలను వెచ్చిస్తోందని అదేవిధంగా స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.విద్యార్థులు ప్రతిరోజూ సమయానికి పాఠశాలకు హాజరై అల్పాహారం, మధ్యాహ్న భోజనం తీసుకుంటూ విద్యలో రాణించాలని ఎమ్మెల్యే జియంఆర్ సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలనిఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

డిపాజిట్ వాపస్ ఇవ్వాలని హమాలీల ధర్నా..

దేవరకద్ర నవంబర్ 3 ప్రజా విక్షణం

నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల కేంద్రంలో మంగళవారం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర హేరాజ్ హమాలీల డబ్బులు డిపాజిట్స్ వాపస్ ఇవ్వాలని ఉదయం 10 గంటల నుండి మూడు గంటల వరకు గేట్ బంద్ చేయడం జరిగింది. దాని ముందు హమాలీలు ధర్నా చేపట్టారు. దీనికిగాను దాదాపు 250 మంది హమాలీ కార్మికులు పాల్గొన్నారు. మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ మధ్యవర్తిగా వహించి నవంబర్ 3 తారీఖున అమలు అందరికీ డబ్బులు ఇచ్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే జి ఎం ఆర్ తో చర్చలు చేసిన కూడా ఫలితము దక్కలేదు. దీనికి నాయకత్వం వహించిన పుట్టపల్లి ఆంజనేయులు, కురుమన్న, రాము, కుమ్మరి అంజనేయులు, పెంటన్న తో పాటు టియుసిఏ జిల్లా కార్యదర్శి సాంబశివుడు పాల్గొన్నారు.



కరువు నేపథ్యంలో తాగునీరు, వ్యవసాయం, గ్రామీణ ఉపాధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి..

ఎమ్మెల్యే జియంఆర్

దేవరకద్ర నవంబర్ 3 ప్రజా విక్షణం

ఎల్ నినో, కరువు పరిస్థితులపై దేవరకద్ర ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా రానున్న రోజుల్లో ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ పరిస్థితులు, కరువు ముప్పు, వ్యవసాయ రంగంపై వాటి ప్రభావం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, తాగునీటి అవసరాలు తదితర కీలక అంశాలపై వివిధ శాఖల అధికా రులతో ఎమ్మెల్యే సమగ్రంగా, సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో అధికారులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని, కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం, లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో, వాటి పరిస్థితులపై గ్రామస్థాయిలో ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకునేలా రైతులకు సంబంధిత శాఖల అధికారులు తగిన సూచనలు, సల హాలు అందించాలన్నారు.

రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో రైతులకు వ్యవసాయంలో నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అలాగే తక్కువ నీరు అవసరమయ్యే ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకునే విధానాలపై రైతులకు అవగాహన కల్పించా లన్నారు.వ్యవసాయ శాఖ అందిస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలు, రైతులకు ఉపయోగపడే ప్రత్యామ్నాయ సాగు విధానాలను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలనిఆయన తెలిపారు.కరువు పరిస్థితుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి



సమస్యలు తలెత్తకుండా ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన పనులను గుర్తించి ముందస్తు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే అలాగే కరువు నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులను సమర్థవంతంగా అమలు చేస్తూ అర్హులైన కూలీలకు పని కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా ఈ సమావేశంలో వ్యవసాయ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, వైద్య ఆరోగ్య, విద్యుత్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, పశుసంవర్ధక, ఉద్యానవన శాఖలకు చెందిన అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా చర్చించారు.

ఆయా శాఖల ద్వారా ప్రస్తుతం చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, రైతులు మరియు గ్రామీణ ప్రజలకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, రానున్న రోజుల్లో చేపట్టనున్న కార్యాచరణ గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ప్రతి శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు, ప్రభుత్వ పథకాల అర్హతలు, వాటిని పొందేందుకు అనుసరించాల్సిన విధానాలు, అందుబాటులో ఉన్న ప్రోత్సాహకాల గురించి ప్రజాప్రతినిధులకు, రైతులకు, గ్రామీణ



ప్రజానీకానికి వివరించాలని ఎమ్మెల్యే అధికారులకుఆయన సూచించారు.

ముఖ్యంగా ఎల్ నినో, కరువు పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయం, తాగునీరు, విద్యుత్, పశుసంవర్ధక, గ్రామీణ ఉపాధి వంటి కీలక శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలనిఆయన కోరారు.

కరువు సంబంధించి ప్రజలకు ముందస్తు సమాచారం అందించడం, సమస్యలను ముందుగానే గుర్తించడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడం ద్వారా రానున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని ఎమ్మెల్యే జియంఆర్ తెలిపారు.

ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పని చేయాలని, దేవరకద్ర నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి , ఎంపీడీఓ లు, అగ్రికల్చర్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, హార్టికల్చర్, వెటర్నరీ అధికారులు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ 22వ వార్డులో టీడీపీ అభ్యర్థి షేక్ ఇమామ్ జానీ ఘన విజయం



నందిగామ, నవంబర్ 3 (ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయపరంపరను కొనసాగించింది. హోరాహోరీగా జరిగిన ఓట్ల లెక్కింపులో 22వ వార్డు టీడీపీ అభ్యర్థి షేక్ ఇమామ్ జానీ తన ప్రత్యర్థులపై భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు.ప్రజల ఆదరణతో విజయధంకా..ఈ సందర్భంగా షేక్ ఇమామ్ జానీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ కృషి చేస్తానని పేర్కొన్నారు.టీడీపీ శ్రేణుల్లో సంబరాలు..ఇమామ్ జానీ విజయం సాధించినట్లు ఫలితాలు వెలువడగానే టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చి, పార్టీ జెండాలతో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

మాజీ మంత్రి హరీష్ రావు పై మండిపడ్డా..

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి..

దేవరకద్ర నవంబర్ 3, ప్రజావిక్షణం

ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులు అడ్డుకోవడంలో మాజీమంత్రి హరీష్ రావు అని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలి కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాజీ మంత్రి హరీష్ రావు పాలమూరు పర్యటనపై దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకుంటూ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని, ఆ ప్రాజెక్టు ప్రస్తుతం కూలిపోయిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నుంచి అదనంగా 50 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని గతంలో హామీ ఇచ్చినప్పటికీ, ఒక్క ఎకరాకు కూడా నీరు అందించలేదని ఆరోపించారు. ప్రస్తుతం కరువు పరిస్థితులను సాకుగా చూపుతూ బీఆర్ఎస్ నాయకులు రైతుల సమస్యలపై రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.ఆంధ్రప్రదేశ్‌కు నీటి అనుమతులు ఇచ్చింది గత కేసీఆర్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే ఆరోపించారు. కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ అరవింద్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

పోలవరం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల

భారీ గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పనిచేయాలి:

-తెలుగు యువత అధ్యక్షుడు యల్లపు సురేష్ యువతకి పిలుపు

- అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువతకు అదేశం

- జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి విజయం సాధించాలని పిలుపు

పోలవరం (నవంబర్ 03):(ప్రజా వీక్షణం)



పోలవరం నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో కూటమి బలపరిచిన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి కార్యకర్త మరియు యువనేత సైనికుడిలా శ్రమించాలని తెలుగుదేశం పార్టీ తెలుగు యువత పోలవరం నియోజకవర్గ అధ్యక్షుడు యల్లపు సురేష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న వినూత్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికీ తీసుకువెళ్లాలని కోరారు. ప్రభుత్వ పాలనా ఫలితాలను ప్రజలకు వివరించి, కూటమి అభ్యర్థుల అఖండ విజయం కోసం యువత ముందుండి నడవాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోనూ కూటమి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా అందరూ సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

ఎల్ నినో, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ చేపట్టాలి..


ఎమ్మెల్యే జియంఆర్..

దేవరకద్ర నవంబర్ 3 ప్రజా విక్షణం

ఎ ల్ నినో కరువు పరిస్థితులను ఎదుర్కొనందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు కార్యచరణ చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, చే పట్టాలని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, కోరారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ప్రధానంగా రానున్న రోజుల్లో ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ పరిస్థితులు, కరువు ముప్పు, వ్యవసాయ రంగంపై వాటి ప్రభావం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, తాగునీటి అవసరాలు తదితర కీలక అంశాలపై వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో అధికారులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని, కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలనిఆయన సూచించారు. ఎల్ నినో ప్రభావం, లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో, వాటి పరిస్థితులపై గ్రామస్థాయిలో ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకునేలా రైతులకు సంబంధిత శాఖల అధికారులు తగిన సూచనలు, సలహాలు అందించాలన్నారు.రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో రైతులకు వ్యవసాయంలో నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అధికారులనుఆయన కోరారు. అలాగే తక్కువ నీరు అవసరమయ్యే ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకునే విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.వ్యవసాయ శాఖ అందిస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలు, రైతులకు ఉపయోగపడే ప్రత్యామ్నాయ సాగు విధానాలను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలనిఆయన తెలిపారు.కరువు పరిస్థితుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి సమస్యలు తలెత్తకుండా ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన పనులను గుర్తించి ముందస్తు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

అలాగే కరువు నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులను సమర్థవంతంగా అమలు చేస్తూ అర్హులైన కూలీలకు పని కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా ఈ సమావేశంలో వ్యవసాయ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, వైద్య ఆరోగ్య, విద్యుత్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, పశుసంవర్ధక, ఉద్యానవన శాఖలకు చెందిన అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా చర్చించారు.ఆయా శాఖల ద్వారా ప్రస్తుతం చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, రైతులు మరియు గ్రామీణ ప్రజలకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, రానున్న రోజుల్లో చేపట్టనున్న కార్యాచరణ గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ప్రతి శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు, ప్రభుత్వ పథకాల అర్హతలు, వాటిని పొందేందుకు అనుసరించాల్సిన విధానాలు, అందుబాటులో ఉన్న ప్రోత్సాహకాల గురించి అధికారులు ప్రజాప్రతినిధులకు వివరించాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రజాప్రతినిధులు కరువు సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను తమ, తమ గ్రామాల్లో ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యంగా ఎల్ నినో, కరువు పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయం, తాగునీరు, విద్యుత్, పశుసంవర్ధక, గ్రామీణ ఉపాధి వంటి కీలక శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలనిఆయన కోరారు.కరువు సంబంధించి ప్రజలకు ముందస్తు సమాచారం అందించడం, సమస్యలను ముందుగానే గుర్తించడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడం ద్వారా రానున్న సవాళ్లను



సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని ఎమ్మెల్యే జియంఆర్ తెలిపారు.ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని, దేవరకద్ర నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రావు, తాహసిల్దార్ హర్షద్, సింగిల్ లో అధ్యక్షుడు అరవింద్ కుమార్ రెడ్డి, ప్రత్యేక అధికారి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

19వ వార్డులో వైసీపీ జెండా..

147 ఓట్ల మెజార్టీతో షేక్ సుభాని ఘన విజయం

నందిగామ, నవంబర్ 03 (ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుకుంది. తీవ్ర ఉత్కంఠ మధ్య జరిగిన 19వ వార్డు ఎన్నికల పోరులో వైసీపీ అభ్యర్థి షేక్ సుభాని ఘన విజయం సాధించారు.147 ఓట్ల మెజార్టీతో విజయధ్వంకా..19వ వార్డులో తన సమీప ప్రత్యర్థి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి షేక్ కాలిక్‌పై షేక్ సుభాని 147 ఓట్లకు పైగా భారీ మెజార్టీతో విజయం సాధించి సత్తా చాటారు.వైసీపీ శ్రేణుల్లో సంబరాలు..సాధారణంగా టీడీపీకి అనుకూలంగా ఉంటుందని భావించే వార్డులో వైసీపీ అభ్యర్థి విజయం సాధించడంతో స్థానిక పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఫలితాలు వెలువడగానే వైసీపీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి, పార్టీ జెండాలతో సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ విజయోత్సవాల్లో పాల్గొన్నారు.

కుటుంబ ఆస్తి వివాదంలో దౌర్జన్యం..

నలుగురు కుమార్తెలతో పాలంలోని మోటార్ గదిలో తలదాచుకుంటున్న బాధితుడు..



అధికారులను ఆశ్రయించినా అందని న్యాయం!

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 03 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఇస్గాం గ్రామంలో18 ఏళ్లు తల్లిదండ్రులను పోషించినా చివరకు ఇంటి నుంచే గెంటివేత.కుటుంబ ఆస్తి వివాదం ఓ వ్యక్తి కుటుంబాన్ని నిరాశ్రయులుగా మార్చింది. కన్న తల్లిదండ్రులు, అన్నయ్య, వదిన కలిసి తనపై దౌర్జన్యానికి పాల్పడి, భార్యతో సహా ఇంటి నుంచి బలవంతంగా గెంటేశారని ఇస్గాం గ్రామానికి చెందిన శంభు మండల్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. నలుగురు ఆడపిల్లలతో కలిసి ప్రస్తుతం తన వ్యవసాయ భూమిలోని మోటార్ గదిలో తలదాచుకుంటున్నానని, తమకు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నాడు.

బాధితుడి కథనం ప్రకారం.. 2004లో కుటుంబ సభ్యులంతా కలిసి గ్రామంలోని మార్కెట్ సమీపంలో ఓ స్థలాన్ని కొనుగోలు చేశారు. అనంతరం అన్నదమ్ములిద్దరికీ వివాహాలు కావడంతో 2008లో వేర్వేరుగా ఇళ్లు నిర్మించుకున్నారు. ఒకే ఇంట్లో అందరూ కలిసి ఉండటం సాధ్యం కాకపోవడంతో ఎదురుగా తన ఇంటిని నిర్మించుకున్నానని తెలిపాడు. 2010లో అన్నయ్య మరో రెండంతస్తుల భవనం నిర్మించుకున్నాడని, ఆ తర్వాత ఆస్తి విషయంలో వివాదాలు ఎ ొ ు ం ద ల య ి ా ్ య ి ం ని పేర్కొన్నాడు.దాదాపు 18 ఏళ్ల పాటు తల్లిదండ్రులను తన వద్దే ఉంచుకుని పోషించానని, అనంతరం అన్నయ్య వంతు వచ్చినందున తల్లిదండ్రులను అతని వద్దకు పంపించానని తెలిపాడు. అయితే వారు అన్నయ్య ఇంటికి వెళ్లిన తర్వాత తనపై వేధింపులు మొదలయ్యాయని ఆరోపించాడు. స్థలం మొత్తం తమదేనంటూ తనకు ఎలాంటి హక్కు లేదని చెబుతూ ఇంటి నుంచి వెళ్లగొట్టారని వాపోయాడు.తన వాదనకు ఆధారంగా ఇంటి పన్ను రశీదులు, పాత రికార్డులను చూపిస్తున్నాడు. వాటిలో ఇంటి యజమాని పేరుగా మండల్ శంభు, ఇంటి నంబరు 407 నమోదై ఉన్నాయని తెలిపాడు. 2015--16 నుంచి 2025--26 వరకు పన్ను రికార్డులు ఉన్నాయని పేర్కొన్నాడు. ఇంటికి సంబంధించిన ఆన్‌లైన్ నమోదులు కూడా తన పేరుపైనే ఉన్నాయని చెబుతున్నాడు. అయినప్పటికీ తాను నకిలీ పత్రాలు సృష్టించానంటూ కుటుంబ సభ్యులు తనను, తన భార్యను కొట్టి బయటకు గెంటేశారని ఆరోపించాడు.మూడు రోజుల క్రితం కూడా తన భార్యపై దాడి చేశారని, తాను ఇంటికి వెళ్లిన సమయంలో ఇద్దరినీ తీవ్రంగా కొట్టి బయటకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ విషయంపై సబ్ కలెక్టర్‌ను ఆశ్రయించగా తన ఇంట్లో నివసించవచ్చని సూచించారని తెలిపాడు. అధికారుల సూచనతో పిల్లలను తీసుకుని తిరిగి ఇంటికి వెళ్లినప్పటికీ మరోసారి దాడి చేసి గెంటేశారని ఆరోపించాడు.అనంతరం పోలీసులను ఆశ్రయించి తన వద్ద ఉన్న పత్రాలను చూపించానని, ఎస్ఐ పత్రాలను పరిశీలించి చట్టపరంగా ముందుకు వెళ్లాలని సూచించారని తెలిపాడు. పోలీసు రక్షణ కల్పించాలని సబ్ కలెక్టర్‌ను లిఖితపూర్వకంగా కోరినా, అది తన పరిధిలో లేదని చెప్పినట్లు బాధితుడు పేర్కొన్నాడు. ఎస్ఐ, సీఐలను కూడా కలిసినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.ప్రస్తుతం గ్రామానికి దూరంగా ఉన్న తన వ్యవసాయ భూమిలోని చిన్న మోటార్ గదిలో భార్య, నలుగురు కుమార్తెలతో కలిసి జీవిస్తున్నాడు. చుట్టుపక్కల నివాసాలు లేకపోవడంతో పిల్లల భద్రత, కనీస వసతుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎ ద ు ర ్ ొ ం ట ు న ్ ా ్ వ ు ని కన్నీటిపర్యంతమయ్యాడు.18 ఏళ్ల పాటు తల్లిదండ్రులను పోషించిన తనకు చివరకు సొంత ఇంట్లోనే నివాసం లేకుండా పోయిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి వివాదాన్ని అధికారులు సమగ్రంగా విచారించి, తనకు చట్టబద్ధంగా రావాల్సిన హక్కులను కల్పించాలని, భార్యాపిల్లలకు రక్షణ కల్పించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులను వేడుకుంటున్నాడు.



నందిగామ 1వ వార్డులో బీజేపీ ఘన విజయం..

తొర్లికొండ సీతారామయ్య విజయభేరి!

200 ఓట్ల భారీ ఆధిక్యంతో కౌన్సిలర్‌గా ఎన్నిక

నందిగామ. నవంబర్ 3 (ప్రజా వీక్షణం)



ఎన్టీఆర్ జిల్లా నందిగామ పురపాలక సంఘం పరిధిలోని 1వ వార్డు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అఖండ విజయం సాధించింది. బీజేపీ అభ్యర్థి శ్రీ తొర్లికొండ సీతారామయ్య తన సమీప ప్రత్యర్థిపై 200 ఓట్ల భారీ ఆధిక్యంతో (మెజారిటీతో) ఘన విజయం సాధించి వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు.కూటమి తరఫున పోటీ చేసిన సీతారామయ్య ఈ విజయం సాధించడంతో, బీజేపీతో పాటు తెలుగుదేశం మరియు జనసేన కూటమి శ్రేణుల్లో నందిగామలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యకర్తలు అభినందనలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు.వార్డు ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, స్థానిక నాయకుల సహకారంతో 1వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని నూతన కౌన్సిలర్ తొర్లికొండ సీతారామయ్య ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
04 బుధవారం నవంబర్ 2026
5
www.prajaveekshanam.in

దేవరకద్రను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం..

త్వరలో దేవరకద్ర కు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఫైర్ స్టేషన్, పోలీస్ సర్కిల్ కార్యాలయం : ఎమ్మెల్యే జియంఆర్..



దేవరకద్ర నెంబర్ 3 ప్రజా వీక్షణం

దేవరకద్రను అభివృద్ధి చేస్తామని త్వరలో సబ్ రిజిస్టర్ కార్యాలయము ఫైర్ స్టేషన్ అలాగే పోలీస్ సర్కిల్ కార్యాలయము తీసుకొని శ్రీ వస్తామని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని బల్సుపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ..గత బిఆర్?ఎస్? ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు 6500 కోట్ల రూపాయల మిత్తి కట్టుకుంటూ? ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 2 లక్షల పంట రుణమాఫీ, 500లకే గ్యాస్? సిలిండర్?, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్ల తో పాటు రేషన్ కార్డులు ఇచ్చామన్నారు.

పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పేర్కొన్నారు.

ప్రతి ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తున్నట్టు తెలిపారు.

అంతేకాక దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఏడాదికి 13 వేల కోట్లు వెచ్చించి, రేషన్ షాప్ ల ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలియజేసారు.అలాగే విద్య గురించి ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...గౌరవ ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి, విద్యాశాఖను తన వద్దనే ఉంచుకుని, విద్యా కమిషన్ ను నియమించి, విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు చేపట్టి, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన విద్యను అందిస్తున్నామనిఆయన తెలిపారు.

నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందని, అందులో భాగంగా ప్రైవేట్?కు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దామని తెలిపారు, సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్య ఒకటే మార్గమన్నారు.

విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, విద్యనే తల రాతలను మారుస్తుందని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీ న ు క ు రా వ ా ల ని ఆ య ్ న ఆకాంక్షించారు.

అదేవిధంగా దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి ఎమ్మెల్యే మాట్లాడుతూ..పదేళ్లుగా బిఆర్ఎస్ అధికారంలో ఉండి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ను ఏర్పాటు చేయలేదని, హాస్పిటల్ ను నిర్మించలేదని, కోర్ట్ ను ఏర్పాటు చేయలేదని, దేవరకద్ర పట్టణాన్ని మున్సిపాలిటీగా గుర్తించలేదని గత ప్రభుత్వ వైఫల్యాలనుఆయన ఎండగట్టారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర ను మున్సిపాలిటీగా చేశామని, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశామని, కోర్టును ఏర్పాటు చేశామని, 100 పడకల హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఉగాది పండుగ రోజు హాస్పిటల్ ను ప్రారంభించుకోబోతున్నామనిఆయన ప్రకటించారు.

పారిశ్రామికంగా వెనుకబడ్డ దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ను దేవరకద్ర కు తీసుకువచ్చామని, దీనికి సంబంధించిన భూసేకరణ పూర్తయిందనిఆయన తెలియజేశారు.

త్వరలో దేవరకద్ర కు సబ్ రిజిస్టర్ ఆఫీస్, ఫైర్ స్టేషన్, పోలీస్ సర్కిల్ ఆఫీసు ను తీసుకురాబోతున్నామని ఎమ్మెల్యే ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి, గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, తాహా సిల్దార్ హర్షద్, కౌన్సిలర్ అరుణ చంద్రమౌళి, అంజలి రామాంజనేయులు, ఎంఈఓ బలరాం, ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కృషితో 17వ వార్డులో టీడీపీ అఖండ విజయం!

430 ఓట్ల భారీ మెజార్టీతో ఏచూరి రామకృష్ణ ఘన గెలుపు

నందిగామ, నవంబర్ 03 (ప్రజా వీక్షణం):

నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కృషితో నందిగామ మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసింది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ 17వ వార్డులో టీడీపీ అభ్యర్థి ఏచూరి రామకృష్ణ తన సమీప ప్రత్యర్థులపై 430 ఓట్ల భారీ మెజార్టీతో అఖండ విజయం సాధించారు.430 ఓట్ల భారీ మెజార్టీతో విజయఢంకా..వార్డు ప్రజల మద్దతుతో ఏచూరి రామకృష్ణ భారీ మెజార్టీని సొంతం చేసుకున్నారు. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి ఆధిక్యంలో కొనసాగుతూ చివరకు ఘన విజయాన్ని నమోదు చేశారు.కూటమి శ్రేణుల్లో సంబరాలు..ఏచూరి రామకృష్ణ విజయం సాధించినట్లు ఫలితాలు వెలువడగానే నందిగామలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. బాణసంచా కాల్చి, పార్టీ జెండాలతో విజయోత్సవాలు నిర్వహించారు.తమ ఆనందాన్ని పంచుకున్నారు.



జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

బోయిన్ పల్లి, నవంబర్ 3 (ప్రజావీక్షణం):

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో నెలకొన్న రహదారుల సమస్యలను పరిష్కరించి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు రూ.76.50 లక్షల అభివృద్ధి నిధులు కేటాయించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రతిపాదించారు. ఇందులో భాగంగా ఐదు ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు ఫతేనగర్‌లోని బ్రిడ్జి వద్ద మరమ్మతు పనులు చేపట్టాలని కోరారు.ఈ మేరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనలతో రూపొందించిన వినతిపత్రాన్ని ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మంగళవారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌కు స్వయంగా అందజేశారు. డివిజన్‌లోని ఆయా ప్రాంతాల్లో రహదారులు దెబ్బతినడంతో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, ప్రతిపాదించిన పనులకు నిధులు మంజూరు చేసి వీలైనంత త్వరగా నిర్మాణ పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనలతో రూపొందించిన వినతిపత్రాన్ని ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మంగళవారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌కు స్వయంగా అందజేశారు. డివిజన్‌లోని ఆయా ప్రాంతాల్లో రహదారులు దెబ్బతినడంతో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, ప్రతిపాదించిన పనులకు నిధులు మంజూరు చేసి వీలైనంత త్వరగా నిర్మాణ పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతిపాదించిన అభివృద్ధి పనుల వివరాలు:

పైప్‌లైన్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.14.30 లక్షలు.

ఫతేనగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.16.80 లక్షలు.

ఎల్.బి.ఎస్. నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.31 లక్షలు.

గౌతమ్ నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.8.50 లక్షలు.

ఫతేనగర్ బ్రిడ్జి వద్ద సీసీ రోడ్డు నిర్మాణం, మరమ్మతులకు రూ.5.90 లక్షలు. మొత్తం ప్రతిపాదిత నిధులు రూ.76.50 లక్షలు.

ఈ అభివృద్ధి పనులకు నిధులు మంజూరై పనులు పూర్తయితే ఆయా కాలనీల ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు రహదారుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కంచి భిక్షపతి, సురేందర్ నాయుడు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



అప్పలరాజుగూడెం కూటమి ఎంపీటీసీ అభ్యర్థి పరిమి

ధనలక్ష్మిని జడ్పీటీసీ అభ్యర్థి కూరపాటి సుజాతని భారీ మెజారిటీతో గెలిపించాలి:....

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి పిలుపులి

అప్పలరాజుగూడెం నవంబర్ 03 ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లాలోని టి. నరసాపురం మండలం అప్పలరాజుగూడెం పంచాయతీలో స్థానిక సంస్థల ఎన్నికల సమరం మరింత వేగాంగా మారుతుంది. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఎంపీటీసీ అభ్యర్థి పరిమి ధనలక్ష్మి, జడ్పీటీసీ అభ్యర్థి కూరపాటి సుజాత విజయం సాధించడమే లక్ష్యంగా కూటమి నాయకులు విస్తృత ప్రచార కార్యక్రమాలను హోరెత్తి స్తున్నారు.ఈ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి ఆయన స్వయంగా పాల్గొని ఇంటింటా తిరిగి కూటమి అభ్యర్థి తరపున ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలు, గ్రామీణాభివృద్ధి కోసం చేపడుతున్న విప్లవాత్మక కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అప్పలరాజుగూడెం



పంచాయతీ సర్వతోముఖాభివృద్ధి జరగాలంటే స్థానిక సంస్థల్లో కూటమి బలపడటం ఎంతో అవసరమని గన్నిన సురేంద్రనాథ్ చౌదరి స్పష్టం చేశారు. ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పరిమి ధనలక్ష్మిని భారీ మెజారిటీతో గెలిపిస్తే.. గ్రామానికి మరింతగా నిధులు సాధించుకోవచ్చని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ మరింత వేగంగా చేరవేయవచ్చని ఆయన భరోసా కల్పించారు.ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో కూటమి శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, సైకిల్ గుర్తుకు ఓటు వేసేలా ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. పరిమి ధనలక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ఏలూరు జిల్లాలో కూటమి సత్తా ఏంటో మరోసారి నిరూపించాలని శ్రేణులకు తేల్చిచెప్పారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరితో పాటు ఎంపీటీసీ అభ్యర్థి పరిమి ధనలక్ష్మి, గ్రామ పెద్దలు, మహిళలు, కూటమి కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు .అప్పల రాజుగూడెం ప్రచార ప్రాంతమంతా 'జై తెలుగుదేశం', 'కూటమి వర్ధిల్లాలి' నినాదాలతో మార్మోగింది.

GENERAL NEWS
04 బుధవారం నవంబర్ 2026
6
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

కిష్టారెడ్డిపేటలో 'నో బిన్ -- నో ట్రేడ్' కార్యక్రమం

ప్రతి దుకాణదారుడు తప్పనిసరిగా రెండు చెత్త బిన్లు ఏర్పాటు చేసుకోవాలి: SWM డీఈ వెంకట రమణ

పటాన్ చేరు : నవంబర్ 3(ప్రజా వీక్షణం)

అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో 'నో బిన్ -- నో ట్రేడ్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎాజెపీ డీఈ వెంకట రమణ మాట్లాడుతూ, ప్రతి దుకాణ యజమాని తప్పనిసరిగా రెండు చెత్త బిన్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ప్రతి వ్యాపారి మున్సిపల్ పారిశుద్ధ్య నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు.పరిశుభ్రమైన పట్టణ నిర్మాణంలో వ్యాపారులు, ప్రజలు భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఈ తిరుమలేశ్, ఎస్ఎస్ కేశవులు, వార్డు ఇన్చార్జిలు మల్లికార్జున్, వినోద్ కుమార్, ఎస్ఎఫ్ఏ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.





జీలుగుమిల్లి సీఆర్ఆర్ కాలనీలో దుర్భర పరిస్థితులు.. డ్రైనేజీ సమస్యపై స్థానికుల ఆగ్రహం!

-చిన్నపాటి వర్షానికే చెరువును తలపిస్తున్న సీఆర్ఆర్ కాలనీ రోడ్లు

-మెయిన్ రోడ్ నీటితో కాలనీవాసుల అష్టకష్టాలు.. ఇళ్లలోకి చేరుతున్న మురికినీరు

- దోమల వ్యాప్తి, అంటువ్యాధుల ముప్పుతో భయాందోళనలో ప్రజలు

-ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్

జీలుగుమిల్లి నవంబర్ 03(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లాలోని జీలుగుమిల్లి మండల కేంద్రంలో కనీస సదుపాయాలు లేక స్థానికులు నరకం చూస్తున్నారు. మండల కేంద్రంలోని జీలుగుమిల్లి గ్రామం, సీఆర్ఆర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అభివృద్ధి జాడలేని ఈ కాలనీలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజల జీవితాలు రోడ్డున పడ్డాయి.

వర్షం వస్తే చాలు.. కాలనీ అంతా జలమయం!

కాలనీలో సరైన నీటి పారుదల (డ్రైనేజీ) వ్యవస్థ లేకపోవడం వల్ల ఏ చిన్నపాటి వర్షం కురిసినా పరిస్థితి అతలాకుతలం అవుతోంది. ఆకాశం మేఘావృతమై చిన్న జల్లు కురిసినా చాలు.. కాలనీ రోడ్లన్నీ క్షణాల్లో నదీలా మారి జలమయమవుతున్నాయి. కనీసం నీరు వెళ్లేదారి లేక రోజుల తరబడి నీరు నిలిచిపోతుండటంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.



ప్రధాన రహదారే కాలనీవాసులకు శాపంగా..

ఈ సమస్యకు ప్రధాన కారణం.. మెయిన్ రోడ్డు నుంచి వచ్చే వర్షపు నీరంతా దిగువున ఉన్న సీఆర్ఆర్ కాలనీ వైపునకే ఉప్పెనలా దూసుకొచ్చి పడుతుండటమే కాకుండా ఈ నీరు వెళ్ళడానికి సరైన డ్రైనేజి లేక దీనికి తోడు బయట నుంచి వచ్చే మురికినీరు కూడా బయటకు వెళ్లే మార్గం లేక, వర్షపు నీటితో కలిసి ఈ మురికి నీరంతా నేరుగా ఇళ్ల ముంగిట్లోకి, నివాసాల మధ్యలోకి చొచ్చుకుపోతోంది.

నడవలేని దుస్థితి.. చిన్నపిల్లలు, వృద్ధుల అవస్థలు

మురికి నీరు, బురదతో నిండిన రోడ్లపై నడవాలంటే కాలనీవాసులు నానా తంటాలు పడుతున్నారు. నిత్యం ఈ దారినే రాకపోకలు సాగించే పాఠశాల విద్యార్థులు, చిన్నపిల్లలు, వృద్ధులు బురదలో జారిపడి గాయాలపాలవుతున్నారు. నిత్యావసర సరుకులు తెచ్చుకోవాలన్నా, అత్యవసర పనులపై బయటకు వెళ్లాలన్నా జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పణికిస్తున్న దోమల బెడద.. అంటువ్యాధుల ముప్పు!

గ్రామంలో నిలిచిపోయిన మురికినీరు కొద్దిరోజులకే కుళ్లిపోయి తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతోంది. దీనివల్ల కాలనీలో దోమల బెడద విపరీతంగా పెరిగిపోయింది. రాత్రి సమయాల్లో దోమల కుకుడుతో ప్రజలు కంటి మీద కునుకులేకుండా గడుపుతున్నారు. ఈ దుర్గంధం, దోమల ఉధృతి కారణంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వంటి ప్రమాదకరమైన అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఇప్పటికే పలువురు అనారోగ్యాల బారిన పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారుల నుంచి స్పందన లేదని, తాము పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని కాలనీవాసులు కోరుతున్నారు.సీఆర్ఆర్ కాలనీలో యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ కాలువల నిర్మాణాన్ని చేపట్టాలని, ప్రధాన రహదారి (మెయిన్ రోడ్) నుంచి వచ్చే వర్షపు నీరు కాలనీలోకి రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ ప్రజలు అత్యంత ఆవేదనతో, మర్యాదపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నారు. లేనిపక్షంలో కాలనీ ప్రజలందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

తెలంగాణ రక్షణ సేన సభకు ప్రజల ఘన స్పందన....

కవితపై ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన కావేటి సబిత....

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతి నిధి :నవంబర్ 03 (ప్రజావీక్షణం న్యూస్)

అక్టోబర్ 30న ఇంద్రవెల్లిలో నిర్వహించిన తెలంగాణ రక్షణ సేన పంచజన్య సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయడం పట్ల సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి కావేటి సబిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సభకు లభించిన స్పందనపై ఆమె స్పందిస్తూ, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కవిత నాయకత్వాన్ని ప్రశ్నించే స్థాయి ఎమ్మెల్యేకు లేదని సబిత వ్యాఖ్యానించారు. కవిత ఉద్యమ నేపథ్యంతో ప్రజా జీవితంలోకి వచ్చారని, పార్లమెంటేరియన్‌గా పనిచేసిన అనుభవం ఉందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం లక్ష్యంగా కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించడమే తమ రాజకీయ లక్ష్యమని తెలిపారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటివరకు ఆయన చేసిన కృషిని ప్రజలకు వివరించాలని సబిత ప్రశ్నించారు. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో, ప్రస్తుతం సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికుల సమస్య విషయంలో ఎమ్మెల్యే వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. లీడర్స్ ఆర్ నాట్ బార్న్, లీడర్స్ ఆర్ మేడ్ అంటూ నాయకత్వం ప్రజా పోరాటాలు, అనుభవంతో రూపుదిద్దుకుంటుందని సబిత అన్నారు. కవితకు ప్రజల్లో ఆదరణ లేదన్న వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. అలాగే తెలంగాణ రక్షణ సేన పేరును వక్రీకరించి వ్యాఖ్యానించడం బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధికి తగదని సబిత అన్నారు. గతంలో రాజకీయాలకు అతీతంగా వ్యక్తిగత పరిచయంతో జరిగిన రాజకీయ వివాదంగా మార్చడం సరికాదని పేర్కొన్నారు. భవిష్యత్తులో తమ పార్టీ అధినేత్రి, పార్టీ పేరు, నాయకత్వంపై వ్యాఖ్యలు చేసేటప్పుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యేకు సబిత సూచించారు. అనవసర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.



కరువు నేపథ్యంలో తాగునీరు, వ్యవసాయం, గ్రామీణ ఉపాధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి..

ఎమ్మెల్యే జియంఆర్



దేవరకద్ర నవంబర్ 3 ప్రజా వీక్షణం

ఎల్ నినో, కరువు పరిస్థితులపై దేవరకద్ర ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా రానున్న రోజుల్లో ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ పరిస్థితులు, కరువు ముప్పు, వ్యవసాయ రంగంపై వాటి ప్రభావం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, తాగునీటి అవసరాలు తదితర కీలక అంశాలపై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమగ్రంగా, సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో అధికారులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని, కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం, లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో, వాటి పరిస్థితులపై గ్రామస్థాయిలో ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.
వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకునేలా రైతులకు సంబంధిత శాఖల అధికారులు తగిన సూచనలు, సలహాలు అందించాలన్నారు.రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో రైతులకు వ్యవసాయంలో నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.
అలాగే తక్కువ నీరు అవసరమయ్యే ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకునే విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.వ్యవసాయ శాఖ అందిస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలు, రైతులకు ఉపయోగపడే ప్రత్యామ్నాయ సాగు విధానాలను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలనిఆయన తెలిపారు.కరువు పరిస్థితుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి సమస్యలు తలెత్తకుండా ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన పనులను గుర్తించి ముందస్తు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే అలాగే కరువు నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులను సమర్థవంతంగా అమలు చేస్తూ అర్హులైన కూలీలకు పని కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా ఈ సమావేశంలో వ్యవసాయ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, వైద్య ఆరోగ్య, విద్యుత్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, పశుసంవర్ధక, ఉద్యానవన శాఖలకు చెందిన అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా చర్చించారు.ఆయా శాఖల ద్వారా ప్రస్తుతం చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, రైతులు మరియు గ్రామీణ ప్రజలకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, రానున్న రోజుల్లో చేపట్టనున్న కార్యాచరణ గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ప్రతి శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు, ప్రభుత్వ పథకాల అర్హతలు, వాటిని పొందేందుకు అనుసరించాల్సిన విధానాలు, అందుబాటులో ఉన్న ప్రోత్సాహకాల గురించి ప్రజాప్రతినిధులకు, రైతులకు, గ్రామీణ ప్రజానీకానికి వివరించాలని ఎమ్మెల్యే





అధికారులకుఆయన సూచించారు.ముఖ్యంగా ఎల్ నినో, కరువు పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయం, తాగునీరు, విద్యుత్, పశుసంవర్ధక, గ్రామీణ ఉపాధి వంటి కీలక శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలనిఆయన కోరారు.కరువు సంబంధించి ప్రజలకు ముందస్తు సమాచారం అందించడం, సమస్యలను ముందుగానే గుర్తించడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడం ద్వారా రానున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని ఎమ్మెల్యే జియంఆర్ తెలిపారు.ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని, దేవరకద్ర నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి , ఎంపీడీఓ లు, అగ్రికల్చర్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, హార్టికల్చర్, వెటర్నరీ అధికారులు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
04 బుధవారం నవంబర్ 2026
7
www.prajaveekshanam.in

ఏలూరు జిల్లాలో ఎన్నికల వేళ ఉత్కంఠ.. కఠిన ఆంక్షలు విధించిన పోలీసులు!



-టి. నర్సాపురం మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా ఎస్పై జయబాబు కీలక ప్రకటన..

-పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్స్‌కు నో ఎంట్రీ.. 100 మీటర్ల పరిధిలో గుమిగూడితే కఠిన చర్యలు!

-వాట్సాప్ గ్రూపులపై ప్రత్యేక నిఘా.. పోలింగ్ ముగిసే వరకు గ్రూపులు బంద్ చేయాలని సూచన!

ఏలూరు జిల్లా, నవంబర్ 3 (ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లాలోని టి. నర్సాపురం మండలంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, అత్యంత ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు స్థానిక యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిబంధనలపై స్పష్టతనిస్తూ, ఓటర్లు మరియు ప్రజలు పాటించాల్సిన విధివిధానాలపై టి. నర్సాపురం మండల సబ్ ఇన్స్పెక్టర్ జయబాబు మీడియా ముఖంగా మరియు బహిరంగ ప్రకటన ద్వారా కీలక వివరాలను వెల్లడించారు.నవంబర్ 5వ తేదీన పోలింగ్ రోజున ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన హితవు పలికారు.

ఎస్పై జయబాబు జారీ చేసిన ముఖ్యమైన మార్గదర్శకాలు:

పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లపై సంపూర్ణ నిషేధం: ఓటర్లు ఎవరూ కూడా పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్లు, స్మార్ట్‌ఫోన్‌లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని ఎస్పై స్పష్టం చేశారు. ఈ నిబంధనను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

100 మీటర్ల పరిధి నిబంధన - గుమిగూడటంపై నిషేధం:

పోలింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిని నిషిద్ధ ప్రాంతంగా పరిగణిస్తామని తెలిపారు. ఆ పరిధిలో అనవసరంగా ఎవరూ గుమిగూడకూడదని, రాజకీయ పార్టీల కార్యకర్తలు లేదా సామాన్య ప్రజలు గుంపులుగా తిరిగితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కేవలం ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లు మాత్రమే కేంద్రాల వద్దకు రావాలని సూచించారు.

చిన్న చిన్న విషయాలకూ గొడవలకు తావులేదు:

ఎన్నికల సమయంలో ఉత్కంఠ కారణంగా అన్యోన్యంగా ఉండే గ్రామాలు, వ్యక్తుల మధ్య చిన్న చిన్న విషయాలకు కూడా వివాదాలు తలెత్తే అవకాశం ఉంటుందని, ఎవరూ క్షణికావేశంలో గొడవలకు పాల్పడకూడదని కోరారు. ఎన్నికలు కేవలం ప్రజాస్వామ్య పండుగ లాంటివని, వాటిని ప్రశాంతంగా ముగించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తుచేశారు.

వాట్సాప్ గ్రూపుల నియంత్రణ - ముందస్తు జాగ్రత్తలు:

అలగే ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా, ముఖ్యంగా వాట్సాప్ గ్రూపుల ద్వారా వచ్చే తప్పుడు సమాచారం, వదంతులు, అభ్యంతరకర పోస్టుల వల్ల గ్రామాల్లో అనూహ్య తగాదాలు జరుగుతున్నాయని ఎస్పై ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి చెక్ పెట్టేందుకు ముందస్తు జాగ్రత్తగా.. పోలింగ్ ప్రక్రియ పూర్తిగా ముగిసే వరకు గ్రామాల్లోని వాట్సాప్ గ్రూపులను తాత్కాలికంగా 'ఆఫ్' చేసుకోవాలని (అంటే అడ్మిన్ మోడ్ మార్చడం లేదా మెసేజ్‌లు నిలిపివేయడం) సూచించారు. దీనివల్ల ఎలాంటి అవాంఛనీయ వివాదాలు, ఘర్షణలు జరగకుండా ముందస్తుగా నివారించవచ్చని అభిప్రాయపడ్డారు.

పోలీసుల పిలుపు :

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో ఓటు హక్కు ఎంత ముఖ్యమో, శాంతిభద్రతలను కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని ఎస్పై జయబాబు పేర్కొన్నారు. టి. నర్సాపురం మండల ప్రజలందరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించి, నవంబర్ 5న జరిగే ఎన్నికలను విజయవంతం చేయాలని కోరారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన మరోసారి గట్టిగా హెచ్చరించారు.

చ్యుతాపురం అభివృద్ధి నా మొదటి ప్రాధాన్యత :

వైయస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి ముమ్మడి శివ

-ఇంటింటి ప్రచారంతో హోరెత్తించిన వైయస్సార్‌సీపీ శ్రేణులు

-ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన

-డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక హామీ



కొయ్యలగూడెం మండలం నవంబర్ 03(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలంలోని అచ్యుతాపురం గ్రామ అభివృద్ధికి తాను అంకితభావంతో కృషి చేస్తానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అచ్యుతాపురం ఎంపీటీసీ అభ్యర్థి ముమ్మడి శివ ధీమా వ్యక్తం చేశారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం ముగింపు దశకు చేరుకున్న తరుణంలో, మంగళవారం అచ్యుతాపురం గ్రామంలో ఆయన ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామస్తుల నుంచి అనూహ్య స్పందన లభించడంతో ప్రచారంలో జోష్ మరింత పెరిగింది.

గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం:

ప్రచారంలో భాగంగా ముమ్మడి శివ గ్రామంలోని ప్రతి ఇంటి గుమ్మాన్ని తాకుతూ ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. గ్రామస్తుల సమస్యలను ఓపికగా ఆలకించిన ఆయన, తాను అధికారంలోకి వస్తే గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యకూ శాశ్వత పరిష్కారాలు చూపుతానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా గ్రామంలో తీవ్రరూపం దాల్చిన డ్రైనేజీ సమస్యకు చెక్ పెడుతూ, అధునాతన పద్ధతిలో నూతన డ్రైనేజీల వ్యవస్థను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అలాగే గ్రామ అంతర్గత రహదారులన్నింటినీ అత్యుత్తమ ప్రమాణాలతో సీసీ రోడ్లుగా తీర్చిదిద్దుతానని భరోసా కల్పించారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థన:

ఎన్నికల ప్రచారం ముగింపు రోజ కావడంతో గ్రామస్తులంతా ఏకతాటిపై నిలిచి వైయస్సార్‌సీపీ వైపు మొగ్గు చూపాలని ఆయన కోరారు. అలాగే గతంలో వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే, గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా మారుస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లు ఆయనకు ఘన స్వాగతం పలికి, తమ పూర్తి మద్దతును ప్రకటించారు.

భారీగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు:


ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు చిన్ని, గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కరటూరి చంటి, ప్రముఖ నాయకులు చిక్కాల దుర్గాప్రసాద్, ముమ్మడి రాంబాబు, గుండుమోలు మూర్తిరాజు, యళ్ల నాగరాజు, గుడిచుట్టూ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. వీరందరూ గ్రామంలోని వీధివీధినా తిరిగి వైయస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. పార్టీ కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే అచ్యుతాపురంలో ఫ్యాన్ హవా స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

బాలానగర్ పోలీసుల వలకు వరుస ద్విచక్ర వాహనాల దొంగ

- బైక్ మెకానిక్ ముసుగులో చోరీలు - 40 కేసుల్లో నిందితుడిగా గుర్తింపు

- నాలుగు చోరీ ద్విచక్ర వాహనాలు స్వాధీనం -- నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు

బాలానగర్ : నవంబర్ 3 (ప్రజా వీక్షణం)



సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న అలవాటైన దొంగను బాలానగర్ పోలీసులు అరెస్టు చేసి, అతని నుంచి నాలుగు చోరీకి గురైన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. నవంబర్ 3న ఐడీపీఎల్ ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన గందసిరి శివకుమార్ (36)ను అదుపులోకి తీసుకొని విచారించారు. జగద్గిరిగుట్టకు చెందిన ఇతను వృత్తిరీత్యా ద్విచక్ర వాహనాల మెకానిక్‌గా పనిచేస్తున్నట్లు గుర్తించారు. విచారణలో నిందితుడు నవంబర్ 1న బాలానగర్ ఐడీపీఎల్ పరిధిలోని బీఎల్ లిక్కర్ వైన్స్ ఎదుట పార్క్ చేసిన ఏపీ09బీఎక్స్3485 నంబరు గల టీవీఎస్ అపాచీ వాహనాన్ని చోరీ చేసినట్లు వెల్లడైంది. అంతేకాకుండా గతంలోనూ పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడినట్లు విచారణలో అంగీకరించాడు. నిందితుడు నకిలీ తాళాలను ఉపయోగించి ద్విచక్ర వాహనాలను చోరీ చేసేవాడని, అనంతరం వాటిని ఇతరులకు విక్రయించడం లేదా విడిభాగాలుగా విడదీసి అమ్మడం ద్వారా డబ్బు సంపాదించేవాడని పోలీసులు తెలిపారు. అతడు ఇచ్చిన సమాచారం, పోలీసుల దర్యాప్తు ఆధారంగా మొత్తం నాలుగు చోరీ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలు: టీవీఎస్ అపాచీ -- ఏపీ09బీఎక్స్ 3485 హోండా షైన్ -- ఏపీ29ఏహెచ్5115!హోండా యూనికార్న్ -- టీఎస్08ఈబీ9843 హీరో ప్యాషన్ ప్రో -- టీఎస్07ఈఎక్స్9905 నిందితుడిపై గతంలో తెలంగాణలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు 40 కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. గతంలో పలుమార్లు అరెస్టయి జైలు శిక్ష అనుభవించి నప్పటికీ, తన నేర ప్రవృత్తిని మార్చుకోకుండా తిరిగి ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. ఈ ఘటనపై బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో నేర సంఖ్య 701/2026గా భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 305(బి) కింద కేసు నమోదు చేశారు.నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి న్యాయస్థానపు రిమాండ్‌కు తరలించినట్లు బాలానగర్ పోలీస్ స్టేషన్ అధికారులు తెలిపారు.

పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో చురుకైన పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

- 1,200 మంది పట్టభద్రుల ఓటరు నమోదు జాబితాను ఎమ్మెల్సీ ఇన్‌చార్జికి అందజేసిన మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: నవంబర్ 3 (ప్రజా వీక్షణం)

కూకట్‌పల్లి నియోజకవర్గంలో మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటరు నమోదు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఓల్డ్ బోయిన్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. 1,200 మంది పట్టభద్రుల ఓటరు నమోదు జాబితాను ఎమ్మెల్సీ ఇన్‌చార్జికి అందజేసిన మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలో మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటరు నమోదు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఓల్డ్ బోయిన్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, కూకట్‌పల్లి నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ఇన్‌చార్జి గజ్జెల నాగేష్‌కు 1,200 మంది పట్టభద్రుల ఓటరు నమోదు వివరాలతో కూడిన జాబితాను అందజేశారు. నియోజకవర్గ పరిధిలో చేపట్టిన నమోదు కార్యక్రమం, పట్టభద్రులను కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించిన తీరు, సేకరించిన వివరాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టభద్రుల ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైనదని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యలను శాసన మండలిలో బలంగా వినిపించడంతో పాటు, వారి హక్కుల పరిరక్షణకు సరైన ప్రతినిధిని ఎన్నుకోవడంలో ఓటరు నమోదు కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, కార్యదర్శి హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి, రాజు యాదవ్, బుర్రి యాదగిరి, మహేందర్ యాదవ్, మోహన్, మోహన్ ముదిరాజ్, నాని యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



GENERAL NEWS

04 బుధవారం నవంబర్ 2026

8

www.prajaveekshanam.in

ప్రజావీక్షణం

దినపత్రిక

జిల్లా బీజేపీ కార్మిక విభాగం సహ కన్వీనర్‌గా మద్దుల చంద్రప్రకాష్ రెడ్డి నియామకం

- పార్టీ బలోపేతానికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: వడ్డేపల్లి రాజేశ్వరరావు

బోయిన్ పల్లి: నవంబర్ 3 (ప్రజా వీక్షణం)

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా (అర్బన్): భారతీయ జనతా పార్టీ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా (అర్బన్) కార్మిక విభాగం సహ కన్వీనర్‌గా ప్రశాంత్ నగర్ డివిజన్‌కు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు మద్దుల చంద్రప్రకాష్ రెడ్డి నియమితులయ్యారు. జిల్లా కార్మిక విభాగం కన్వీనర్ కర్నాటి యోగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర కార్మిక విభాగం కన్వీనర్ అందే శ్రీనివాస్ సమక్షంలో ఈ నియామకం జరిగింది. నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మద్దుల చంద్రప్రకాష్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు చంద్రప్రకాష్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, నూతన బాధ్యతలు చేపట్టినందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్త సేవలను అధిష్ఠానం గుర్తిస్తుందని, వారి కృషి, అంకితభావానికి తగిన విధంగా సమయానుకూలంగా బాధ్యతలు, అవకాశాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. కార్మిక విభాగంలో కీలక బాధ్యతలు చేపట్టిన చంద్రప్రకాష్ రెడ్డి కార్మికుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్మికులకు పార్టీ అండగా నిలిచేలా కార్యక్రమాలు చేపడుతూ, వారి హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడాలని సూచించారు. అదే విధంగా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు.నూతన బాధ్యతలు చేపట్టిన మద్దుల చంద్రప్రకాష్ రెడ్డికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.



కొయ్యలగూడెంలో వైయస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి గా పూలపల్లి రవికుమార్ ముమ్మర ప్రచారం

- ప్రజాసేవకే నా మొదటి ప్రాధాన్యత: రెండవ సెగ్మెంట్ అభ్యర్థి రవికుమార్- ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

కొయ్యలగూడెం,నవంబర్ (ప్రజా వీక్షణం):

ప్రజాసేవ చేయాలనే దృఢ సంకల్పంతోనే తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీటీసీ బరిలో నిలిచానని కొయ్యలగూడెం మండల కేంద్రంలోని రెండవ సెగ్మెంట్ వైయస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి గా పూలపల్లి రవికుమార్ స్పష్టం చేశారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం మంగళవారంతో ముగియనున్న నేపథ్యంలో, ఆయన తన సెగ్మెంట్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుని ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన ఎన్నికల గుర్తు అయిన 'ఫ్యాన్' గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. గతంలో తాను 10వ వార్డు సభ్యుడిగా పనిచేసిన అనుభవంతో వార్డు అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గుర్తుచేశారు. ఒకసారి ఎంపీటీసీగా గెలిపిస్తే మరింత బాధ్యతతో గ్రామ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం పాటుపడతానని హామీ ఇచ్చారు.
ఈ చివరి రోజు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రవికుమార్‌తో పాటు ఊసల రాజేష్, ముప్పిడి మనోజ్, పూలపల్లి అనిల్, కడిమి నవీన్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



ఎల్‌నినోను కూడా రాజకీయం చేస్తారా?..

హరీష్ రావును సూటిగా ప్రశ్నించిన ఎమ్మెల్యే జియంఆర్..





దేవరకద్ర నవంబర్ 3 ప్రజా వీక్షణం

ఎల్ నీనో కూడా రాజకీయం చేస్తారా అని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావును ప్రశ్నించారు.
రైతులకు సాగునీరు అందించడంలో 100 శాతం విజయం సాధించాం అని ఆయన చెప్పారు.కోయిల్‌సాగర్, భీమా ఆయకట్టుకు చివరి తడి వరకు నీరందించాం అని ఆయన తెలిపారు.దేవరకద్ర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎల్‌నినో నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న రాజకీయ విమర్శలను ఖండిస్తూ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ. బిఆర్ఎస్ పార్టీ విపత్తును (ఎల్‌నినో) ప్రభావాన్ని కూడా రాజకీయాలకు ఉపయోగించు కోవడం దురదృష్టకరమనిఆయన అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, కరువు పరిస్థితులపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్నిఆయన ఖండించారు. ఎల్‌నినో కేవలం మన రాష్ట్రానికి పరిమితమైనది కాదు, ప్రపంచవ్యాప్తంగా వంద దేశాలలో ఎల్‌నినో ప్రభావం ఉందనిఆయన తెలిపారు.ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు కాదని, పకృతి తీసుకువచ్చిన కరువని...ఈ విషయం సామాన్య ప్రజలకు ముఖ్యంగా పశువుల కాపరులకు సైతం తెలుసని ఆయన పేర్కొన్నారు.ఆనాడు కరోనా విపత్తు వచ్చిన...కరోనా విపత్తు లో అనాడు ప్రభుత్వానికి అండగా ఉండి కలిసికట్టుగా కరోనా ను ఎదుర్కొన్నామనిఆయన తెలిపారు.
ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉన్న రైతులకు సాగునీరు అందించే విషయంలో 100 శాతం విజయం సాధించామని, కోయిల్‌సాగర్, భీమా ఆయకట్టు పరిధిలోని రైతులకు చివరి తడి వరకు నీటిని అందించామనిఆయన తెలిపారు.
అంతేకాక కర్ణాటక నుంచి నీటిని తీసుకొచ్చి పంటలను కాపాడామని, రాబోయే రోజుల్లో తాగునీటి అవసరాల కోసం కర్ణాటక ప్రభుత్వం నీటిని విడుదల చేస్తుందనిఆయన వెల్లడించారు.క్రాఫ్ హాలిడే అంటూ రైతులను ప్రభుత్వం బెదిరిస్తోందంటూ బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎక్కడ కూడా క్రాఫ్ హాలిడే ప్రకటించలేదని, నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. 2015లో పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తామని కేసీఆర్, ప్రకటించి, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎందుకు పూర్తి చేయలేకపోయారని మాజీ మంత్రి హరీశ్ రావును ఆయన సూటిగా ప్రశ్నించారు.బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు 80 శాతం పనులు పూర్తి చేశారా అనిఆయన నిలదీశారు.గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలోనే కృష్ణా నది జలాల విషయంలో తెలంగాణకు తీరని నష్టం జరిగిందనిఆయన తెలిపారు.
గతంలో పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు, సాగునీటి రంగంపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం చర్చ కు సిద్ధమైతే సమాధానం చెప్పలేక బిఆర్ఎస్ నేతలు అనాడు భయపడి పారిపోయారన్నారు. ఉమ్మడి ఏపీ కన్నా బీఆర్ఎస్? హయాంలోనే ఏపీ జలదోపిడీ ఎక్కువైందని ఆయన తెలిపారు.
ఉమ్మడి రాష్ట్రంలో శ్రీశైలం నుంచి ఏపీ 730 టీఎంసీల జలాలను తరలిస్తే.. రాష్ట్రం వచ్చాక 2014 నుంచి 2023 వరకు 1200 టీఎంసీల జలాలను ఏపీ అక్ర మంగా తరలించకపోయిం దనిఆయన పేర్కొన్నారు.నీటి కేటాయింపు విషయంలో తెలంగాణకు, ముఖ్యంగా పాలమూరు జిల్లాకు తీరని అన్యాయం చేసింది కేసీఆర్ - హరీష్ రావు లేనని మండిపడ్డారు.
తెలంగాణకు 299 టీఎంసీలు చాలని, ఏపీకి 512 టీఎంసీలు ఇవ్వాలని సంతకాలు పెట్టొచ్చిన ఘనులు కేసీఆర్ హరీష్ రావు అనిఆయన తెలిపారు.
పాలమూరు-రంగారెడ్డి తర్వాత ప్రారంభమైన కాలేశ్వరం ను బిఆర్ఎస్ పార్టీ మూడేళ్లలో పూర్తి చేసిందని, పూర్తిచేసిన కొద్ది రోజులకే కూలిపోయిందనిఆయన అన్నారు.
కృష్ణా జలాలకు సంబంధించి అత్యంత కీలకమైన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు మాత్రం అనుమతుల నుంచి నిధుల వరకూ అన్నీ ఆలస్యం చేసి పాలమూరు జిల్లాకు బిఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందన్నారు.
పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి జరుగుతున్న అన్యాయాన్ని ఆనాడు ప్రశ్నించాల్సిన పాలమూరు జిల్లాకు చెందిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు కెసిఆర్, హరీష్ రావులకు ఊడిగం చేశారన్నారు.
గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పాలమూరుకు జరిగిన నీటి అన్యాయాలను సరిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, వచ్చే జూన్ నాటికి కరివేన వరకు పాలమూరు రంగారెడ్డిని పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్లు, సర్పంచులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో ప్రజలు అల్లాడిపోతున్నారు: వైయస్సార్‌సీపీ నేత తెల్లం రాజ్యాలక్ష్మి ధ్వజం

-" పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలు నిలిచిపోయాయి.. నిత్యావసరాల ధరలతో సామాన్యుల బతుకులు భారమయ్యాయి"

- జీలుగుమిల్లి మండలంలో వైయస్సార్‌సీపీ అభ్యర్థుల తరపున హోరాహోరీ ప్రచారం

- ఎంపీటీసీ అభ్యర్థి గంగుల రమేష్, జెడ్పీటీసీ అభ్యర్థి కోర్స సూరమ్మలను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు

జీలుగుమిల్లి, నవంబర్ 03 (ప్రజా వీక్షణం):

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం గాలికొదిలేయబడిందని, నిత్య జీవితంలో ప్రజలంతా నానా అష్టకష్టాలు పడుతూ అల్లాడిపోతున్నారని వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తెల్లం రాజ్యాలక్ష్మి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె జీలుగుమిల్లి మండలంలో ఉత్సాహంగా, విస్తృతంగా పర్యటించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండలంలోని ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన గంగుల రమేష్, జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోర్స సూరమ్మలతో కలిసి ఆమె ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.



హామీల అమలులో ప్రభుత్వం విఫలం: తెల్లం రాజ్యాలక్ష్మి ఈ సందర్భంగా వైస్సార్సీపీ నాయకురాలు తెల్లం రాజ్యాలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు.
నిలిచిన సంక్షేమం : కూటమి ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు అందవలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ క్రమంగా నిలిచిపోయాయని ఆమె ఆరోపించారు.
భారంగా సామాన్యుల జీవితాలు : విపరీతంగా పెరిగిన నిత్యావసర సరుకుల ధరల కారణంగా సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవితాలు పూర్తిగా భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.మోసపూరిత హామీలు : ఎన్నికల సమయంలో ప్రజలకు ఘనంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. వైయస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు..
గ్రామాలు మళ్లీ అభివృద్ధి పథంలో పయనించాలన్నా, ప్రజా సంక్షేమం తిరిగి గాడిన పడాలన్నా స్థానిక ఎన్నికల్లో వైయస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపు ఎంతో అవసరమని తెల్లం రాజ్యాలక్ష్మి స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో ఎంపీటీసీ అభ్యర్థి గంగుల రమేష్‌ను, అలాగే జెడ్పీటీసీ అభ్యర్థి కోర్స సూరమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించి వైయస్సార్‌సీపీ జెండాను ఎగరవేయాలని ఆమె స్థానిక ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
04 బుధవారం నవంబర్ 2026
www.prajaveekshanam.in

నందిగామ మున్సిపాలిటీలో కూటమి ఘనవిజయం

-5,779 ఓట్ల మెజారిటీతో శాఖమూరి వంశీధర్ అఖండ విజయం

-32 వార్డులకు గాను 26 స్థానాలు కైవసం చేసుకున్న కూటమి

నందిగామ.నవంబరు 3 (ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపాలిటీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించడంపై న్యాయవాది కురగంటి రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ తరఫున చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసిన శాఖమూరి వంశీధర్ 5,779 ఓట్ల భారీ మెజారిటీతో అఖండ విజయం సాధించడం పట్ల ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

నందిగామ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య నాయకత్వంలో కూటమి 32 స్థానాలకు గాను 26 స్థానాలను కైవసం చేసుకోవడం ప్రజల్లో కూటమికి ఉన్న ఆదరణకు నిదర్శనమని కురగంటి రాంబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నందిగామ పట్టణ ప్రజలు కూటమిపై ఉంచిన విశ్వాసం, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు అందించిన మద్దతు ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపించిందన్నారు. శాఖమూరి వంశీధర్ సాధించిన 5,779 ఓట్ల మెజారిటీ ఆయనపై ప్రజలు ఉంచిన ఆదరణకు నిదర్శనమని తెలిపారు. ఈ విజయం కూటమి నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషికి ప్రతిఫలమని పేర్కొంటూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.







నందిగామ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకమైన పాలన అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకు, చైర్మన్‌గా విజయం సాధించిన శాఖమూరి వంశీధర్‌కు, విజయం సాధించిన కూటమి కౌన్సిలర్లకు, కూటమి నాయకులు, కార్యకర్తలకు కురగంటి రాంబాబు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములైన నందిగామ పట్టణ ఓటర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డికి టిడబ్ల్యూజెఎఫ్ నాయకుల ఘన సన్మానం

- పోలీసు--మీడియా సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: గోవర్ధన్ రెడ్డి



బాలానగర్, నవంబర్ 3 (ప్రజా వీక్షణం)

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) బాలానగర్ మండల నూతన కమిటీ ప్రతినిధులు మంగళవారం బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏసీపీకి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజెఎఫ్ బాలానగర్ మండల ముఖ్య సలహాదారు బనగిరి గోవర్ధన్ రెడ్డి, కన్వీనర్ చింత నర్సింగ్ రావు నూతన కమిటీ సభ్యులను ఏసీపీకి పరిచయం చేశారు. అనంతరం జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సంఘం చేపడుతున్న కార్యక్రమాలతో పాటు సమాజంలో పాత్రికేయుల బాధ్యతలు, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పోషిస్తున్న కీలక పాత్రను వివరించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజెఎఫ్ బాలానగర్ మండల ముఖ్య సలహాదారు బనగిరి గోవర్ధన్ రెడ్డి, కన్వీనర్ చింత నర్సింగ్ రావు నూతన కమిటీ సభ్యులను ఏసీపీకి పరిచయం చేశారు. అనంతరం జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సంఘం చేపడుతున్న కార్యక్రమాలతో పాటు సమాజంలో పాత్రికేయుల బాధ్యతలు, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పోషిస్తున్న కీలక పాత్రను వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు జర్నలిస్టుల సంపూర్ణ సహకారం ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బాలానగర్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ చేస్తున్న కృషికి పాత్రికేయుల తరఫున ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలకు మీడియా తనవంతు మద్దతు అందిస్తుందని పేర్కొన్నారు. ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన టిడబ్ల్యూజెఎఫ్ బాలానగర్ మండల కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు, మీడియా వ్యవస్థలు పరస్పర సమన్వయంతో పనిచేయడం ఎంతో అవసరమని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ఇరు వ్యవస్థలు కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ కార్యవర్గ సభ్యులు చైతన్య రెడ్డి, రవికుమార్, ఆర్.కె. పటేల్, విష్ణు చారి, పవన్ కుమార్, పీటర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

నందిగామ 20వ వార్డులో వైసీపీ ఘన విజయం..

కమాలుద్దీన్ విజయభేరి!

జనసేన అభ్యర్థిపై 20 ఓట్ల ఆధిక్యంతో గెలుపు

నందిగామ. నవంబరు 3 (ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పురపాలక సంఘం పరిధిలోని 20వ వార్డు ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కమాలుద్దీన్ విజయం సాధించారు. జనసేన పార్టీ తరఫున పోటీ చేసిన మేకపోతుల శ్రీలక్ష్మిపై 20 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో ఉత్కంఠభరిత పోరులో గెలుపొందారు. ఈ సందర్భంగా విజేత కమాలుద్దీన్ తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన 20వ వార్డు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు, తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్క ఓటరుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయంతో వైసీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.




నందిగామ 5వ వార్డులో వైసీపీ ఘన విజయం..

-పోలుపొంగు శ్రావణి విజయభేరి.

-134 ఓట్ల భారీ మెజారిటీతో టీడీపీ అభ్యర్థిపై గెలుపు

నందిగామ: నవంబర్ 3 (ప్రజా వీక్షణం)



ఎన్టీఆర్ జిల్లా నందిగామ పురపాలక సంఘం పరిధిలోని 5వ వార్డు (ముక్కపాటి కాలనీ) ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. వైసీపీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన పోలుపొంగు శ్రావణి తన సమీప ప్రత్యర్థి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దేవరకొండ ఇస్తేరు పై 134 ఓట్ల భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన పోలుపొంగు శ్రావణి తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ముక్కపాటి కాలనీతో పాటు 5వ వార్డు ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వార్డు అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం అందుబాటులో ఉంటూ అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు, తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయంతో వైసీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

నందిగామ 10వ వార్డులో టీడీపీ ఘన విజయం..

-కొండూరు వెంకటరమణ విజయభేరి.

-324 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపు

నందిగామ. నవంబర్ 3 (ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పురపాలక సంఘం పరిధిలోని 10వ వార్డు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ప్రత్యేక చొరవ, మార్గదర్శకత్వం, నాయకత్వంలో టీడీపీ అభ్యర్థి కొండూరు వెంకటరమణ సమీప ప్రత్యర్థులపై విజయకేతనం ఎగురవేశారు.

ఈ ఎన్నికల్లో కొండూరు వెంకటరమణ 324 ఓట్ల భారీ ఆధిక్యంతో విజయం సాధించి వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన వార్డు ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మార్గదర్శకత్వంలో వార్డు అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు, తనకు ఓటు వేసి ఆదరించిన ప్రతి ఒక్క ఓటరుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయంతో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి



GENERAL NEWS
04 బుధవారం నవంబర్ 2026
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

నందిగామ 27వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి విజయం

టీడీపీ, వైసీపీ అభ్యర్థులను వెనక్కి నెట్టి గెలుపొందిన కుందా రాంబాబు

నందిగామ: నవంబరు 3 (ప్రజా వీక్షణం)



ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపాలిటీ ఎన్నికల్లో 27వ వార్డు ఫలితం ప్రత్యేకంగా నిలిచింది. ప్రధాన రాజకీయ పార్టీలైన తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను వెనక్కి నెట్టి స్వతంత్ర అభ్యర్థి కుందా రాంబాబు విజయం సాధించారు. బీరువా గుర్తుపై పోటీ చేసిన కుందా రాంబాబు ఓటర్ల మద్దతుతో విజయం సాధించి 27వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ నెలకొన్నప్పటికీ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం సాధించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఎన్నికల ఫలితం నందిగామ మున్సిపాలిటీలో స్వతంత్ర అభ్యర్థులకు కూడా ప్రజల మద్దతు లభించిందని తెలియజేస్తోంది.

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆశీస్సులతో 23వ వార్డులో టీడీపీ ఘన విజయం!

కౌసర్ల నాగమణి విజయభేరి.. టీడీపీ శ్రేణుల్లో సంబరాలు

నందిగామ, నవంబర్ 03 (ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయపరంపర కొనసాగిస్తోంది. నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆశీస్సులు, మార్గదర్శకత్వంతో 23వ వార్డు నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కౌసర్ల నాగమణి (భర్త కౌసర్ల లక్ష్మీనారాయణ) ఘన విజయం సాధించారు.ప్రజల ఆదరణతో విజయం..ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నాయకత్వంపై వార్డు ప్రజలకు ఉన్న నమ్మకంతో పాటు, కౌసర్ల నాగమణి, లక్ష్మీనారాయణ దంపతులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ చేసిన సేవలు ఈ విజయానికి ప్రధాన కారణమని స్థానిక నాయకులు పేర్కొన్నారు. 23వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని విజేత కౌసర్ల నాగమణి తెలిపారు.టీడీపీ శ్రేణుల్లో సంబరాలు..కౌసర్ల నాగమణి విజయం సాధించడంతో 23వ వార్డుతో పాటు నందిగామ పట్టణంలో టీడీపీ జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ టీడీపీ జెండాలతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.



పంట పొలాలు పరిశీలించిన ఎమ్మెల్యే పంతం నానాజీ

కాకినాడ రూరల్, (ప్రజా వీక్షణం):, నవంబర్ 3



రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ అన్నారు.మంగళవారం ఎన్నికలు ప్రచారం లో భాగంగా కరప మండలంలో పలు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఇటీవల తుఫాన్ కు దెబ్బతిన్న వరి పొలాలు ను పరిశీలించారు. వర్షపు నీరు పొలాల్లో నిల్వ ఉంచకుండా కిందకు మళ్లించే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులు ను ఆదేశించారు. పంట నష్టపోయిన రైతులకు అన్ని విధాల అండగా ఉంటామని చెప్పారు. ఏ ఒక్క రైతు నష్ట పోకూడదని, అందరికీ సహాయం అందించేలా కూటమి ప్రభుత్వం ముందుంటుందని రైతులు కు హామీ ఇచ్చారు.

ఛాంపియన్‌షిప్-2026'లో శ్లోక కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల వీరోచిత ప్రదర్శన



-పోటీల్లో పాల్గొన్న 19 మందికి 19 పతకాలు సాధించి చరిత్ర సృష్టించిన వైనం

- విజేతలను అభినందించి, భుజం తట్టిన ప్రముఖ టాలీవుడ్ హీరో సుమన్

కుక్కునూరు నవంబర్ 03(ప్రజా వీక్షణం):

చదువుకే పరిమితం కాకుండా, క్రీడల్లోనూ తమ సత్తా చాటగలమని నిరూపించారు కుక్కునూరు శ్లోక కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు. ఖమ్మం నగరంలోని ప్రతిష్టాత్మక వరక సంఘ భవనంలో 'సుమన్ షాటోకాన్ స్పోర్ట్స్ కరాటే-డూ అకాడమీ ఇండియా' ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన నేషనల్ ఛాంపియన్‌షిప్--2026 పోటీల్లో శ్లోక పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచారు. ఈ జాతీయ స్థాయి పోటీల్లో పాఠశాల తరఫున బరిలోకి దిగిన 19 మంది విద్యార్థులు కూడా పతకాలను కైవసం చేసుకొని, పాఠశాల చరిత్రలో అరుదైన మైలురాయిని లిఖించారు. పోటీలకు వెళ్లిన ప్రతి ఒక్కరూ పతకంతో వెనుదిరగడం విశేషం.ఈ అపూర్వ విజయానికి విద్యార్థుల కఠిన శ్రమతో పాటు సరైన మార్గదర్శకత్వమే ప్రధాన కారణం. కరాటే కోచ్ సెవెన్త్ డాన్ ముత్తు అందించిన అంకితభావంతో కూడిన శిక్షణ, పాఠశాల పీఈటీ సుబ్బు ప్రత్యేక పర్యవేక్షణలో విద్యార్థులు ఈ జాతీయ స్థాయి పోరుకు సర్వసన్నద్ధమయ్యారు. రెండు కటాస్ విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు ప్రదర్శించిన టెక్నిక్స్, టైమింగ్, బాడీ బ్యాలెన్స్ న్యాయనిర్ణేతలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రత్యర్థులకు గట్టి పోటీనిస్తూ వారు ప్రదర్శించిన ప్రతిభ అందరి ప్రశంసలు అందుకుంది.ఈ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో శ్లోక స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి వివిధ పతకాలను కైవసం చేసుకున్నారు. పాఠశాలకు చెందిన జక్కం గౌతమి సంహిత, వంటశాల భవిష్య, కుచర్లపాటి వర్షిత, బనారి లవంతిక, షేక్ ఫర్హానా, పాడియా టజ్విత్ మారుతీ నాయక్, బుడుగుల జస్వంత్ బెన్నీ స్వర్ణ పతకాలను సాధించగా.. మీసాల జోష్న హరిప్రియ, షేక్ ఫజ్లూనా, లాడే శ్రీ సాయి శరణ్ రజత పతకాలను కైవసం చేసుకున్నారు. అలాగే, శావిలి దుర్గ తపస్య, దారా హర్షిత, బుడుగుల జెస్విక్ బెన్నీ, దొడ్డిపట్ల హోంసిక, చల్లకోటి హిమబిందు, మాదబత్తుల మౌనిక, లాడే గ్రీష్మంత్, పుచ్చకాయల దినేష్, చింతా సాత్విక కాంస్య పతకాలు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ నటుడు సుమన్ విద్యార్థుల ప్రతిభను చూసి అవాక్కయ్యారు. చిన్న వయసులోనే ఇంతటి పట్టుదల, క్రమశిక్షణ ప్రదర్శించడం అభినందనీయమని కొనియాడారు. విజేతలందరికీ తన చేతుల మీదుగా పతకాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో వీరు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి దేశానికి పేరు తెవాలని ఆయన ఆకాంక్షించారు.శ్లోక విద్యార్థులు జాతీయ స్థాయిలో ఈ స్థాయిలో సత్తా చాటడంతో కుక్కునూరు మండలం ఒక్కసారిగా గర్వంతో తలెత్తుకుంది. పాఠశాలకు, తమ కన్న తల్లిదండ్రులకు ఈ విద్యార్థులు తీసుకువచ్చిన పేరు చిరస్మరణీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు తాము చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు, శిక్షణ ఇచ్చిన కోచ్ ముత్తుకు, పీఈటీ సుబ్బుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘనత సాధించిన శ్లోక స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థులపై ప్రస్తుతం అభినందనల ప్రవాహం కొనసాగుతోంది.

కుక్కునూరులో టీడీపీకి భారీ షాక్!

-వైఎస్ఆర్సీపీలోకి టీడీపీ సీనియర్ నేత లంకల రాజేశ్వరరావు

-మండల స్థాయి నాయకత్వ ఒంటెద్దు పోకడల వల్లే పార్టీ వీడినట్లు స్పష్టీకరణ

కుక్కునూరు నవంబర్ 03(ప్రజా వీక్షణం):

స్థానిక సంస్థల ఎన్నికల సమయం ముంచుకొస్తున్న తరుణంలో ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి కోలుకోలేని విధంగా భారీ ఎదురుదెబ్బ తగిలింది. దశాబ్దాలుగా పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీకి వెన్నుదన్నుగా నిలుస్తూ, అంకితభావంతో పనిచేసిన సీనియర్ నాయకుడు లంకల రాజేశ్వరరావు (రాజు) ఆ పార్టీకి పూర్తిగా గుడ్ బై చెప్పారు. మంగళవారం ఆయన తన అనుచర వర్గంతో కలిసి అధికారికంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎన్నికలకు వేళవుతున్న వేళ ఒక సీనియర్ నేత పార్టీ వీడి వైఎస్ఆర్సీపీ గూటికి చేరడం స్థానిక రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. ఒంటెద్దు పోకడల వల్లే పార్టీ వీడాల్సి వచ్చింది: లంకల రాజేశ్వరరావు ఈ సందర్భంగా లంకల రాజేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ... మండల స్థాయి టీడీపీ నాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కొద్దిమంది నాయకులు అనుసరిస్తున్న ఒంటెద్దు పోకడలు, పార్టీని తమ స్వార్థం కోసం ఇష్టానుసారంగా నడిపించే విధానాలు తనకు తీవ్ర మనస్తాపం కలిగించాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ పుట్టుక నుంచి కష్టపడి పనిచేసిన తనలాంటి నిజమైన కార్యకర్తలను, సీనియర్లను విస్మరించడం వల్లే తాను పార్టీని వీడాల్సి వచ్చిందని కుండబద్దలు కొట్టారు. ప్రస్తుత మండల నాయకత్వపు సరళి అస్సలు నచ్చకనే స్వచ్ఛందంగా ఈ నిర్ణయం తీసుకున్నానని, ఇది పూర్తిగా తన వ్యక్తిగత నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు.ఘన స్వాగతం పలికిన వైఎస్ఆర్సీపీ శ్రేణులు లంకల రాజేశ్వరరావు చేరికతో కుక్కునూరు మండలంలో వైఎస్ఆర్సీపీ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం, భారీ జోష్ వెల్లివిరిసింది. ఈ చేరికల కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ తాండ్ర రాజేష్, ఎంపీటీసీ అభ్యర్థి రావు వినోద్, ప్రముఖ నాయకులు కుకునూరు ప్రసాద్, మల్లెల చంటి, నాయుడు తదితరులు రాజేశ్వరరావుకు సాదరంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ పరిణామం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీకి బలమైన బూస్ట్‌ను ఇవ్వనుందని, టీడీపీకి ఇది తీరని లోటుగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

SPORTS/ BUSINESS

04 బుధవారం నవంబర్ 2026

www.prajaveekshanam.in



అంతర్జాతీయ క్రికెట్‌కు గ్లెన్ మ్యాక్స్‌వెల్ గుడ్‌బై..

14 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు

ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్.. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పారు. 14 ఏళ్ల సుదీర్ఘ క్రికెట్ కెరీర్‌కు అతను ముగింపు పలికారు. 38 ఏళ్ల ఆ క్రికెటర్ చివరిసారి 2026 టీ20 వరల్డ్‌కప్‌లో ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆడాడు. ఆ మ్యాచ్‌లో అతను రెండు వికెట్లు తీశాడు. కానీ బ్యాటింగ్ చేయలేదు. ఆస్ట్రేలియా తరపున మెక్స్‌వెల్ మొత్తం 149 వన్డేలు, 130 టీ20లు, ఏడు టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. 2015, 2023లో వన్డే వరల్డ్‌కప్ గెలిచిన ఆస్ట్రేలియా బృందంలో అతను ఉన్నాడు.ఆస్ట్రేలియా జట్టులో చాన్నాళ్లు కీలక ప్లేయర్‌గా మ్యాక్స్‌వెల్ కొనసాగాడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో అతను ప్రత్యేకతను సంతరించుకున్నాడు. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో అతను ఆఫ్ఘనిస్తాన్‌పై డబుల్ సెంచరీ చేశాడు. వన్డేల్లో 3990 రన్స్ చేశాడు. వాటిల్లో స్ట్రయిక్ రేట్ 126.7గా ఉంది. ఇక టీ20ల్లో 2897 రన్స్ చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మ్యాక్స్‌వెల్ ఖాతాలో మొత్తం 10 సెంచరీల ఉన్నాయి. మూడు ఫార్మాట్లలో కలిపి అతను 136 వికెట్లు తీసుకున్నాడు.వాస్తవానికి 2025లో వన్డే క్రికెట్‌కు మ్యాక్స్‌వెల్ రిటైర్మెంట్ ప్రకటించాడు. కానీ టీ20 జట్టుకు అందుబాటులో ఉన్నాడు. 2026 టీ20 వరల్డ్‌కప్‌లో అతను ఆడాడు. టీ20ల్లో మ్యాక్స్‌వెల్ పేరిట అయిదు సెంచరీలు ఉన్నాయి. బీబీఎల్‌లో మెల్‌బోర్న్ స్టార్స్‌కు మరో సీజన్ ఆడనున్నాడు.

భారత బ్యాటర్ సరికొత్త చరిత్ర..



123 ఏళ్ల రికార్డు బ్రేక్

స్పోర్ట్స్ డెస్క్: భారత బ్యాటర్ చిన్మయ్ సుతార్ చరిత్ర సృష్టించాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఆటగాడు బిల్ పోన్స్‌ఫోర్డ్ పేరిట ఉన్న 123 ఏళ్ల ప్రపంచ రికార్డు బద్దలు కొట్టాడు. మిజోరాం జట్టు తరఫున చిన్మయ్ రంజీ ట్రోఫీ 2026-27 సీజన్ సందర్భంగా ఈ రెడ్‌బాల్ టోర్నీలో అరంగేట్రం చేశాడు. ఈ క్రమంలోనే అరంగేట్రం తర్వాత ఐదు ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా చిన్మయ్ చరిత్రకెక్కాడు.రంజీ ట్రోఫీ 2026-27సీజన్‌లో భాగంగా ఆనంద్‌లోని లాల్ బహదూర్ స్టేడియం వేదికగా మిజోరాం, అరుణాచల్ ప్రదేశ్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో 29 ఏళ్ల చిన్మయ్ సెంచరీతో మెరిశాడు. ఇవాళ(మంగళవారం) రెండో రోజు ఆట ముగిసే సమయానికి సుతార్ 232 బంతులు ఎదుర్కొని.. 135 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 89 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఉండగానే.. చిన్మయ్ సుతార్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ప్రపంచ రికార్డు సృష్టించాడు. అరంగేట్రం తర్వాత ఐదు ఇన్నింగ్స్‌లో అత్యధిక(748) పరుగులు చేసిన క్రికెటర్‌గా చరిత్ర లిఖించాడు.ఇప్పటి వరకు ఈ రికార్డు ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ బిల్ పోన్స్‌ఫోర్డ్(1921-1923) పేరిట ఉండేది. అతడు ఆడిన తొలి ఐదు ఫస్ట్‌క్లాస్ ఇన్నింగ్స్‌లో 724 పరుగులు చేశాడు. తాజాగా చిన్మయ్ సుతార్ 748 పైచిలుకు పరుగులతో 123 ఏళ్లుగా బిల్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టాడు. చిన్మయ్ తన తొలి నాలుగు ఇన్నింగ్స్‌ల్లో మణిపూర్‌పై 35, 99 పరుగులు, నాగాలాండ్‌పై అజేయంగా 400 పరుగులు, మేఘాలయపై 125 పరుగులు సాధించాడు. తాజాగా అరుణాచల్ ప్రదేశ్ పై 135 పరుగులు చేశాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. అరుణాచల్ ప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 285 పరుగులకు ఆలౌటైంది. రెండో రోజు ఆట ముగిసేసరికి మిజోరాం మూడు వికెట్ల నష్టానికి 366 పరుగులు చేసి.. 81 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.



ఖుష్బూకు రజతం

యూత్ ఒలింపిక్స్‌లో భారత్ బోణీ కొట్టింది. సోమవారం జరిగిన ఈ యువ విశ్వక్రీడల్లో భారత్ రెండు పతకాలు సాధించింది. మహిళల జూడోలో ఖుష్బూ రజక్‌భాయ్ దర్జదా రజతంతో సత్తా చాటగా.. స్విమ్మింగ్‌లో ధినిధి దేశింఘు కాంస్యంతో మెరిసింది. జూడో 63 కిలోల విభాగంలో గుజరాత్‌కు చెందిన 15 ఏళ్ల ఖుష్బూ ఫైనల్లో జర్మనీ క్రీడాకారిణి జోలినా రీన్‌హోల్డ్ చేతిలో ఓటమిపాలై వెండి పతకంతో సరిపెట్టుకుంది. ఖుష్బూ సెమ?సలో డౌనియా (అల్జీరియా)పై గెలిచి టైటిల్‌ఫైట్‌లో నిలిచింది. కానీ, పసిడి పోరులో మాత్రం జోలినా జోరు ముందు నిలవలేకపోయింది. కాగా, తన్‌గ్జామ్ తబాబిదేవి (2018లో రజతం) తర్వాత యూత్ ఒలింపిక్స్‌లో పతకం నెగ్గిన భారత జూడో ప్లేయర్‌గా ఖుష్బూ రికార్డుకెక్కింది. ఇక, స్విమ్మింగ్ మహిళల 100 మీటర్ల ఫ్రీస్టయిల్ ఈవెంట్ ఫైనల్స్‌లో కర్ణాటకకు చెందిన 16 ఏళ్ల ధినిధి మూడో స్థానంతో కంచు మోత మోగించింది. ధినిధి 56.27 సెకన్ల కొత్త జాతీయ రికార్డు టైమింగ్‌తో గమ్యం చేరింది. తద్వారా యూత్ ఒలింపిక్స్‌లో పతకం సాధించిన తొలి భారత స్విమ్మర్‌గా ఆమె ఘనత వహించింది. అనా బొబనోవిచ్ (క్రొయేషియా) స్వర్ణం, అలిసా లాసన్ (న్యూజిలాండ్) రజతం నెగ్గారు.

ఐపీఎల్‌లో భారీ ట్రేడ్: పంజాబ్‌కు హార్దిక్.. ముంబైకి అర్ష్‌దీప్!



హార్దిక్ పాండ్యాను పంజాబ్‌కు బదిలీ చేయనున్న ముంబై ఇండియన్స్

-బదులుగా పేసర్ అర్ష్‌దీప్ సింగ్, విష్ణు వినోద్‌లను తీసుకోనున్న ముంబై


-ఇరు ఫ్రాంచైజీల మధ్య ఒప్పందం దాదాపు ఖరారైనట్లు కథనాల వెల్లడి

-గతంలో కేకేఆర్, రాజస్థాన్, చెన్నైలతో ట్రేడింగ్ చర్చలు విఫలం

-ఈ డీల్‌తో ఐపీఎల్ ట్రేడ్ మార్కెట్‌లో మరిన్ని మార్పులకు అవకాశం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) రిటెన్షన్ గడువు సమీపిస్తున్న వేళ, క్రికెట్ వర్గాల్లో సంచలనం సృష్టించే పరిణామం ఒకటి చోటుచేసుకుంది. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను పంజాబ్ కింగ్స్‌కు బదిలీ చేసేందుకు ముంబై ఇండియన్స్ (ఎంఐ) అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ మెగా ట్రేడ్‌లో భాగంగా పంజాబ్ నుంచి యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్, వికెట్ కీపర్ బ్యాటర్ విష్ణు వినోద్ ముంబై ఇండియన్స్ జట్టులోకి రానున్నారు.ప్రముఖ క్రీడా మ్యాగజైన్ 'స్పోర్ట్‌స్టార్' తన కథనంలో ఈ విషయాన్ని వెల్లడించింది. ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) ఉన్నత యాజమాన్యాల మధ్య చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లు పేర్కొంది. అయితే, ఈ భారీ డీల్‌పై ఇరు ఫ్రాంచైజీలు ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. "రికీ పాంటింగ్ కోచ్‌గా ఉన్న ఫ్రాంచైజీ (పంజాబ్) ముంబై ఇండియన్స్‌తో చర్చలలో పురోగతి సాధించింది. హార్దిక్ పాండ్యాకు బదులుగా పేసర్ అర్ష్‌దీప్ సింగ్, వికెట్ కీపర్ విష్ణు వినోద్‌లను పంపే అవకాశం ఉంది" అని ఆ కథనం పేర్కొంది.ఐపీఎల్ 2026 సీజన్ ముగిసినప్పటి నుంచి హార్దిక్ పాండ్యాను ముంబై యాజమాన్యం వదులుకోవాలని చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్), రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్), చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) వంటి జట్లతో ముంబై చర్చలు జరిపింది. హార్దిక్‌కు బదులుగా హర్షిత్ రాణా, అంగ్‌క్రిష్ రఘువంశీలను కేకేఆర్ నుంచి ముంబై కోరగా, అందుకు ఆ జట్టు నిరాకరించింది. అలాగే, యశస్వి జైస్వాల్, రవి బిష్ణోయ్‌ల కోసం రాజస్థాన్‌తో, ఆయుష్ మాత్రే కోసం చెన్నైతో జరిపిన చర్చలు కూడా విఫలమయ్యాయి.అయితే, ఎవరూ ఊహించని విధంగా పంజాబ్‌తో డీల్ ఖరారైనట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 తర్వాత గాయంతో మైదానానికి దూరంగా ఉన్న హార్దిక్, నేరుగా ఐపీఎల్ 2027 సీజన్‌లోనే ఆడతాడని అంచనా. ఈ అనూహ్య ట్రేడ్ కారణంగా ఐపీఎల్ మార్కెట్‌లో మరిన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది. ఈ డీల్ తర్వాత పంజాబ్ జట్టు, మార్కస్ స్టోయినిస్‌ను లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ చేసి, వారి నుంచి ఎడమచేతి వాటం పేసర్ మొహ్సిన్ ఖాన్‌ను తీసుకునేందుకు ప్రయత్నించవచ్చని కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

సొంత ఖర్చుతోనే సింధు, లక్ష్యసేన్ విజయాలు..



భారత షట్లర్లకు నిధుల కష్టాలు!

-యూరప్ పర్యటనకు నిధులు విడుదల చేయని సాయ్

-ఆటగాళ్లే ప్రయాణం, భోజనం, వసతి ఖర్చులు భరించిన వైనం

-కొందరు ఆటగాళ్లు కోచ్‌లు లేకుండానే పోటీల్లో పాల్గొన్న దుస్థితి

-గడువులోగా ప్రతిపాదన ఇవ్వలేదని సాయ్ వివరణ

భారత బ్యాడ్మింటన్ స్టార్లు పీవీ సింధు, లక్ష్యసేన్ యూరప్ పర్యటనలో టైటిళ్లు గెలిచి సత్తా చాటారు. అయితే ఆ టోర్నీలకు వెళ్లేందుకు అవసరమైన ఖర్చుల విషయంలో వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఫిన్లాండ్, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీల్లో జరిగిన నాలుగు టోర్నీలకు భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్) నిధులు విడుదల చేయలేదని సమాచారం. 'ఇండియన్ ఎక్స్ ప్రెస్'ను ఉటంకిస్తూ 'ఇండియా టుడే' కథనం ప్రకారం.. ప్రయాణం, భోజనం, వసతి ఖర్చులను ఆటగాళ్లే భరించాల్సి వచ్చింది. నిధులు అందకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన సింధు.. కొంత ఖర్చును తానే భరించానని, ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సంస్థ కూడా సాయం చేసిందని తెలిపింది.నిధుల కొరత ప్రభావం ఆటగాళ్ల సహాయక సిబ్బందిపైనా పడింది. కోచ్‌ల ఖర్చులు భరించలేక కొందరు వారిని వెంట తీసుకెళ్లలేకపోయారు. ఫ్రెంచ్ ఓపెన్‌లో అష్మితా చాలిహా, డెన్మార్క్ ఓపెన్‌లో తన్వీ శర్మ కోచ్ సహాయం లేకుండానే పోటీపడ్డారు. నిధులు నిలిచిపోవడానికి కారణంపై భిన్న కథనాలు వెలువడ్డాయి. ఆసియా క్రీడల్లో భారత బ్యాడ్మింటన్ జట్టు ప్రదర్శన దీనికి కారణమై ఉండొచ్చని కొందరు అనుమానించినా.. ఆ వాదనను సాయ్ అధికారి ఖండించారు. టోర్నీలకు 30 రోజుల ముందుగా సమర్పించాల్సిన ప్రతిపాదనను బ్యాడ్మింటన్ సంఘం (బీఏఐ) గడువులోగా ఇవ్వకపోవడంతో నిధులు విడుదల కాలేదని వివరించారు. నిధుల ఇబ్బందుల నేపథ్యంలోనూ భారత ఆటగాళ్లు మంచి ఫలితాలు సాధించారు. జర్మనీలో జరిగిన హైలో ఓపెన్‌లో లక్ష్యసేన్ పురుషుల సింగిల్స్ టైటిల్ గెలవగా, సింధు మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది. ఈ ఏడాది ఆమెకు ఇది రెండో టైటిల్. మరోవైపు, రాబోయే టోర్నీలకు నిధుల సాయం పునరుద్ధరిస్తామని సాయ్ తెలిపినట్లు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పేర్కొంది. .



బాలీవుడ్ నటుడు తుషార్ కపూర్‌కు బెదిరింపు కాల్..

రూ.5 కోట్ల డిమాండ్

-నటుడికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో ఆగంతుకుడి బెదిరింపు

-కాలర్ వాయిస్ శాంపిల్స్ మ్యాచ్ కాలేదన్న ముంబై క్రైమ్ బ్రాంచ్

-ఇది ఫేక్ కాల్ అని అనుమానిస్తున్న పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం

-ఆగంతుకుడిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్న అధికారులు

బాలీవుడ్ నటుడు తుషార్ కపూర్‌కు రూ.5 కోట్ల కోసం బెదిరింపు కాల్ రావడం కలకలం రేపింది. తాను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడినంటూ ఓ ఆగంతుకుడు ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. అయితే, ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన ముంబై క్రైమ్ బ్రాంచ్, ఇది ఫేక్ కాల్ అయి ఉండవచ్చని అనుమానిస్తోంది. కాలర్ వాయిస్ శాంపిల్స్ మ్యాచ్ కాకపోవడమే ఈ అనుమానాలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది.పోలీసు వర్గాల కథనం ప్రకారం.. తుషార్ కపూర్‌కు ఒక ఫోన్ కాల్ వచ్చింది. తాను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడైన 'హ్యారీ బాక్సర్' అని పరిచయం చేసుకున్న కాలర్, రూ.5 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో అప్రమత్తమైన తుషార్ కపూర్ వెంటనే ముంబై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు, తక్షణమే విచారణను యాంటీ ఎక్స్టార్షన్ సెల్, క్రైమ్ బ్రాంచ్‌కు అప్పగించారు.విచారణలో భాగంగా క్రైమ్ బ్రాంచ్ టెక్నికల్ టీమ్, బెదిరింపు కాల్ ఆడియో రికార్డింగ్‌ను క్షుణ్ణంగా పరిశీలించింది. తమ వద్ద ఉన్న హ్యారీ బాక్సర్ అసలు వాయిస్ శాంపిల్స్‌తో దానిని పోల్చి చూసింది. అయితే, రెండు వాయిస్ శాంపిల్స్ మధ్య ఎలాంటి పోలిక లేదని సీనియర్ పోలీస్ వర్గాలు వెల్లడించాయి. ఇతర ఆడియో శాంపిల్స్‌తో పోల్చినా ఫలితం మారకపోవడంతో బిష్ణోయ్ గ్యాంగ్ పేరు చెప్పి నటుడిని భయపెట్టి డబ్బు గుంజడానికి ఎవరో ప్రయత్నించి ఉండవచ్చని పోలీసులు ఒక నిర్ధారణకు వస్తున్నారు.ఇటీవల నటుడు టైగర్ ష్రాఫ్‌ను లక్ష్యంగా చేసుకుని ముంబైలో జరిగిన కాల్పుల ఘటన తర్వాత ఈ బెదిరింపు కాల్ రావడం గమనార్హం. ఆ కాల్పులకు కూడా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే బాలీవుడ్‌లో భయాందోళనలు సృష్టించి, సులభంగా డబ్బు సంపాదించేందుకు కొందరు ఈ గ్యాంగ్ పేరును వాడుకుంటున్నారని పోలీసులు భావిస్తున్నారు. ప్రస్తుతానికి ఈ కేసులో పోలీసులు ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. ఫోన్ కాల్ చేసిన ఆగంతుకుడు ఎవరనేది గుర్తించేందుకు, కాల్ ఎక్కడి నుంచి వచ్చిందో ట్రేస్ చేసేందుకు ముంబై క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తును ముమ్మరం చేసింది.

కింగ్' మూవీకి రికార్డ్ బ్రేకింగ్ స్టార్ట్



షారుఖ్ ఖాన్ నటిస్తోన్న లేటెస్ట్ మూవీ 'కింగ్' నుంచి తొలి పాట 'తూ మిల్ జాయే' నవంబర్ 2న విడుదలైన సంగతి తెలిసిందే. షారుఖ్ ఖాన్ 61వ పుట్టినరోజు సందర్భంగా ఈ పాటను రిలీజ్ చేశారు. విడుదలైన 24 గంటల్లోనే ఈ రొమాంటిక్ సాంగ్ అన్ని డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో కలిపి ఏకంగా 6 కోట్లకు పైగా వ్యూస్ సాధించింది. ఒక్క యూట్యూబ్‌లోనే 3.63 కోట్లకు పైగా వ్యూస్ దక్కించుకుంది. దీంతో 'తూ మిల్ జాయే' సాంగ్ సరికొత్త రికార్డు సృష్టించింది.యూట్యూబ్‌లో వచ్చిన వ్యూస్‌తోనే 'తూ మిల్ జాయే' పాట ఇండియన్ సినిమా పాటల్లో ఆల్‌టైమ్ 24 గంటల వ్యూస్ రికార్డుల్లో అగ్రస్థానానికి చేరుకుంది. ఇప్పటివరకు ఈ రికార్డు షారుఖ్ ఖాన్ బ్లాక్‌బస్టర్ మూవీ 'జవాన్'లోని 'జిందా బందా' పాట పేరిట ఉండేది. ఈ పాట 24 గంటల్లో 3.46 కోట్ల వ్యూస్ సాధించి రికార్డు సృష్టించింది. అయితే ఇప్పుడు 'తూ మిల్ జాయే' ఆ రికార్డును అధిగమించింది. అంతేకాదు.. 'గుజ్జు పటాకా' (3.40 కోట్లు), 'జై శ్రీరామ్' (3.22 కోట్లు), 'రామ్ సియా రామ్' (3.21 కోట్లు) పాటలను కూడా వెనక్కి నెట్టి సరికొత్త రికార్డు నెలకొల్పింది. దీంతో షారుఖ్ ఖాన్ 'కింగ్' సినిమా పాట విడుదలైన తొలి రోజే సంచలనం సృష్టించింది.షారుఖ్ ఖాన్, దీపికా పదుకొణె వంటి క్రేజీ ఆన్‌స్క్రీన్ జోడీ మరోసారి 'తూ మిల్ జాయే' పాటతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అరిజిత్ సింగ్, మధుబంతి బాగ్చి ఈ పాటను ఆలపించారు. సచిన్-జిగర్ సంగీతం అందించగా.. కుమార్ సాహిత్యం రాశారు. అంతర్జాతీయ పాప్ సింగర్ ఎడ్ షీరన్ కూడా ఈ పాటలో భాగం కావటం విశేషం. 'కింగ్' సినిమా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ ఈ పాటను రూపొందించారు. రొమాన్స్‌తో పాటు యాక్షన్ సన్నివేశాలు, పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో ఆకట్టుకుంటోంది. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 24న విడుదల కానున్న 'కింగ్' సినిమాపై ఈ పాట మరింత అంచనాలను పెంచుతోంది. మొత్తానికి సినిమా విడుదలకు ముందే 'తూ మిల్ జాయే' పాట భారీ హైప్ క్రియేట్ చేస్తోంది.

కల్ట్ సీక్వెల్ 'ఈఎన్ఈ రిపీట్' సినిమా ట్రైలర్ లాంచ్



ఈ నగరానికి ఏమైంది' సినిమాలోని క్రేజీ గ్యాంగ్ మళ్లీ కలుసుకోబోతున్న సమయం ఆసన్నమైయింది. ఈ కల్ట్ సినిమాకు సీక్వెల్‌గా రూపొందుతున్న 'ఈఎన్ఈ రిపీట్' నవంబర్ 19న విడుదల కానుంది. తరుణ్ భాస్కర్ ధాస్యం రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సీక్వెల్‌లో విశ్వక్ సేన్, అభినవ్ గోమఠం, వెంకటేష్ కాకుమాను, శ్రీనాథ్ మాగంటి మరోసారి కలిసి నటిస్తున్నారు. ప్రేక్షకులకు ఎంతో ఇష్టమైన ఈ కాంబినేషన్ మళ్లీ తెరపైకి వస్తుండటంతో సినిమాపై సహజంగానే అంచనాలు పెరిగాయి. ఎస్ ఒరిజినల్స్, రూట్‌నోడ్ సినిమా బ్యానర్లపై సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు.మొదటి పార్ట్ ఎక్కడ ముగిసిందో అక్కడి నుంచే ఈ సీక్వెల్ కథ మొదలవుతుంది. వివేక్, తన స్నేహితుల గ్యాంగ్‌తో కలిసి ఒక వైల్డ్ సర్వైవల్ ఫిల్మ్ తీయడానికి బయలుదేరుతాడు. ఈ ప్రయాణంలో ఆ గ్యాంగ్‌కు వరుసగా ఎన్నో క్రేజీ, ఊహించని సంఘటనలు ఎదురవుతాయి. గందరగోళం, ఉత్సాహంతో నిండిన ఒక ఎంటర్‌టైనింగ్ జర్నీని ఈ సినిమా అందించబోతోందనే హింట్ ఇచ్చింది.తరుణ్ భాస్కర్ ట్రైలర్‌ను అద్భుతంగా కట్ చేశారు.కథనాన్ని చాలా ఆసక్తికరంగా, ఉత్సాహభరితంగా ప్రజెంట్ చేశారు. ఫన్, మ్యాడ్‌నెస్, థ్రిల్స్‌తో పాటు తరుణ్ భాస్కర్ మార్క్ క్విర్కీ డైలాగ్స్ ట్రైలర్‌లో ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమా ప్రేక్షకులకు పూర్తిస్థాయి ఎంటర్‌టైనింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోందని ట్రైలర్ స్పష్టం చేస్తోంది.ఈ సినిమాలో అందరికీ ఎంతో ఇష్టమైన ఇఔఇ గ్యాంగ్ తిరిగి రావడం బిగ్గెస్ట్ హైలైట్. వివేక్ పాత్రలో విశ్వక్ సేన్, కౌశిక్‌గా అభినవ్ గోమఠం, ఉప్పుగా వెంకటేష్ కాకుమాను, కార్తీక్‌గా శ్రీనాథ్ మాగంటి మరోసారి కనిపించనున్నారు. ఒరిజినల్ క్యారెక్టర్స్ అన్నీ మళ్లీ ఒక్కచోట చేరి తమ మధ్య ఉన్న స్నేహాన్ని, కామెడీని తెరపై పంచుకోవడం ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇస్తుంది. ట్రైలర్‌లో అనీషా అంబ్రోస్ కూడా కనిపించారు.సీక్వెల్‌లో మరింత ఆసక్తిని పెంచేందుకు కొన్ని కొత్త పాత్రలను కూడా పరిచయం చేస్తున్నారు. శివాత్మిక రాజశేఖర్, ప్రియదర్శిని రామ్ కొత్తగా ఈ సినిమాలో చేరారు. వీరి పాత్రలు కథకు మరింత కొత్తదనాన్ని తీసుకురానున్నాయి. దీంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది.టెక్నికల్‌గా సినిమాటోగ్రాఫర్ ఏజే ఆరోన్ తన అద్భుతమైన విజువల్స్‌తో ఆకట్టుకున్నారు. సంగీత దర్శకుడు వివేక్ సాగర్ అదిరిపోయే, ఎనర్జిటిక్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో ట్రైలర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లారు. కథలోని మ్యాడ్‌నెస్‌ను మరింత పెంచేలా ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.మొత్తంగా 'ఇఔఇ ఖీవజూవజీబి' ఒరిజినల్ సినిమాలోని స్పిరిట్‌ను తిరిగి తీసుకొస్తూనే, కొత్త తరహా మ్యాడ్‌నెస్, నోస్టాల్జియా, డ్రామా, ప్రేక్షకులు మొదటి పార్ట్‌లో ఇష్టపడిన అన్ని అంశాలతో రూపొందిన మంచి ఎంటర్‌టైనర్‌లా కనిపిస్తోంది. ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ముఖ్యంగా ఒరిజినల్ సినిమాను ఇష్టపడే అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'ఇఔఇ ఖీవజూవజీబి' ఒకటిగా నిలవనుంది.డైరెక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ.. పెళ్లి చూపులు విజయం తర్వాత ఎలాంటి సినిమా చేయాలని ఆలోచిస్తున్నప్పుడు, నా జీవితంలో ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా సరే, నా చుట్టూ ఎప్పుడూ నలుగురు స్నేహితులు నన్ను అంటిపెట్టుకుని ఉండేవారు. అలాంటి ఫ్రెండ్‌షిప్ గురించి సినిమా చేస్తే బాగుంటుందని చేసిన సినిమానే ఈ నగరానికి ఏమైంది. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ చేస్తున్నప్పుడు కూడా మా కాంపిటీషన్ మళ్లీ ఆడియన్సే. ప్రేక్షకుల అంచనాల గురించే నాకు భయం ఉంది. దీనికి ఎలాంటి ట్రైలర్ కట్ చేయాలని ఆలోచిస్తున్నప్పుడు, ఈ నగరానికి ఏమైంది సినిమాకు ఒక ఎపిక్ వెర్షన్‌లా ఉండాలని రూపొందించిన ట్రైలర్ ఇది. చాలా మంచి పాజిటివ్ ఎనర్జీతో చేసిన సినిమా ఇది. ఆ పాజిటివ్ ఎనర్జీ అందరికీ స్ప్రెడ్ అవుతుంది. మీరందరూ ఫ్యామిలీతో కలిసి హ్యాపీగా రండి. థియేటర్లలో చాలా ఎంజాయ్ చేస్తారు. ఎక్కడికి వెళ్లినా సరే, ఈ నగరానికి ఏమైంది 2 ఎప్పుడు వస్తుందని అడుగుతుండేవారు. మీ అందరికీ ఆ ప్రేమను తిరిగి ఇవ్వడానికి వచ్చాను. సినిమా మీద చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. కచ్చితంగా మీరందరూ ఎంజాయ్ చేసేలా ఉంటుంది. హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. టైమ్ ఎంత బాగుందంటే, స్క్రీన్ నంబర్ 2లో నా సినిమా నడుస్తోంది. స్క్రీన్ నంబర్ 4లో నా నెక్ట్స్ సినిమా ట్రైలర్ లాంచ్ అవుతోంది. ఈ ట్రైలర్ చూసినప్పుడు నిజంగా ఒక అద్భుతంలా అనిపించింది. నవంబర్ 19న నా సినిమా రిలీజ్ అవుతుంది. చాలా గర్వంగా వరల్డ్ వైడ్ రిలీజ్ అని చెప్పుకునే సినిమా ఇది. తరుణ్ ప్రాణం పెట్టి సినిమా చేశారు. ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని తీసిన సినిమా ఇది. మీరందరూ నవ్వుతారు, ఆనందంతో ఏడుస్తారు. సినిమాలో చాలా జరుగుతాయి. మీ అందరి ప్రేమకు కృతజ్ఞతలు.శ్రీనాథ్ మాగంటి మాట్లాడుతూ.. ఈ ట్రైలర్ చూసిన తర్వాత నాన్‌స్టాప్‌గా గూస్‌బంప్స్ వస్తూనే ఉన్నాయి. ఈ నగరానికి ఏమైంది సినిమా చూసినప్పుడు ఒక నటుడిగా కచ్చితంగా ఇలాంటి సినిమాల్లో భాగం కావాలనిపించింది. ఇందులో భాగం కావడానికి ఎనిమిది సంవత్సరాలు పట్టింది.కచ్చితంగా ఇది ఒక మంచి ఫన్ రైడ్. ఈ సినిమా కోసం నన్ను రిఫర్ చేసిన విశ్వక్ గారికి కృతజ్ఞతలు. తరుణ్ భాస్కర్ గారు నన్ను ఎంతగానో నమ్మారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. నవంబర్ 19న థియేటర్స్‌లో కలుద్దాం.అభినవ్ గోమఠం మాట్లాడుతూ.. ఈ సినిమాను మీ అందరి ప్రేమ కోసం చేశాం. ఈ నగరానికి ఏమైంది సినిమా రిలీజ్ అయినప్పుడు నేను పెద్దగా ఎవరికీ తెలియదు. కానీ ఆ సినిమా తర్వాత ఎంతగానో అభిమానించారు. మీ అందరి ప్రేమకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ నగరానికి ఏమైంది ఫ్యాన్స్‌ను మరొకసారి మెప్పించడం అంత ఈజీ కాదు. తరుణ్ చాలా అద్భుతమైన కథ రాశారు. .

మిస్ కాళికా మిస్సింగ్" సినిమా ట్రైలర్ విడుదల



కొన్ని సినిమా టైటిల్స్ చూస్తుంటే వెరైటీగా ఉంటాయి. గమ్మత్తుగా అనిపిస్తాయి. అటువంటి గమ్మత్తైన టైటిల్తో ప్రేక్షకుల ముందుకు వస్తున్న సినిమా "మిస్ కాళికా మిస్సింగ్"జె ఎస్ వి వి ఎంటర్ టైన్ మెంట్స్ మరియు ఎస్ఎస్ ఆర్ట్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "మిస్ కాళికా మిస్సింగ్". సత్య ధనేకుల దర్శకత్వంలో రామకృష్ణ, పదిమల యమున సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం ఈ నెలాఖరుకు ప్రేక్షకుల ముందుకు రానుంది . ఈ సందర్భంగా చిత్ర ట్రైలర్ను చిత్రీ యూనిట్ నేడు విడుదల చేసింది.ఈ సందర్భంగా నిర్మాతలు రామకృష్ణ, యమునలు మాట్లాడుతూ"ప్రేక్షకులందరికీ పరిచయం ఉన్న ఆర్టిస్టులతో మేము తీసిన "మిస్ కాళికా మిస్సింగ్" అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి..మా చిత్రం పూర్తి సస్పెన్స్ తో సాగే ఎంటర్టైన్మెంట్ చిత్రం. మునిపెన్నడు చూడని కథనం తో ఈ మూవీ చిత్రీకరణ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. మ్యూజిక్ పరంగా ఈ చిత్రం డెఫినెట్ గా మంచి మార్కులు తెచ్చుకుంటుంది .ఈ చిత్రాన్ని ఈ నెలాఖరు కు ప్రేక్షకులు ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాము" అని అన్నారు .ఈ చిత్రంలో హీరో హీరోయిన్స్ గా వినీత్ చంద్ర, డాలీషా తో పాటు ఎస్తేర్,అజయ్ ఘోష్, బ్రహ్మాజీ ,ఆలీ ,జ్యోతి, నాగ మహేష్, గుండు సుదర్శన్ తదితరులు నటించిన ఈ చిత్రానికి

నాగార్జున 'కింగ్ 100' నుంచి అదిరిపోయే అప్‌డేట్..



అక్కినేని నాగార్జున కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మక మైలురాయిగా తెరకెక్కుతున్న 100వ చిత్రం 'కింగ్ 100' (ఖఅఅస్త్ర100) పై సినీ వర్గాల్లో మరియు ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్‌ను అనౌన్స్ చేశారు. ఇందులో కీలక పాత్ర పోషిస్తున్న ప్రముఖ నటి టబు పాత్రకు సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్‌ను రేపు ఉదయం 9:00 గంటలకు విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు.సుమారు 28 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత నాగార్జున, టబు కలిసి నటిస్తుండటంతో ఈ గ్లింప్స్ మీద అందరిలోనూ విపరీతమైన ఆసక్తి నెలకొంది. రా కార్తీక్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com